నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ ఆదివారం 17-11-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:85 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

అనయము విద్యార్థులమై
వినతుల నందగ ప్రపంచ విద్యార్థి దినం
బును జరిపించగ వలయును
మునుకొని విద్యార్థి లోకమును మెప్పింపన్ ?

(నవంబరు 17 అంతర్జాతీయ విద్యార్థి దినం)

సెల్:9494481210

చురక

పరిశ్రమల స్థాపనకు
పబ్లిక్ హియరింగ్ తంతు
ప్రజలంతా నో అన్నా
పాసవుడే దాని వంతు
భూమే కదా పల్లెల్లో
బువ్వపెట్టే తరువు
పరిహారం ఎంతిచ్చినా
బ్రతుకుదెరువె కరువు

-వేల్పుల నారాయణ
9440433475

మోదీకి ఓటేస్తే మహారాష్ట్ర అధోగతే..! ఎన్నికల సభలో సీఎం రేవంత్ రెడ్డి

-అధికారంలోకి రాగానే తెలంగాణ గ్యారెంటీ పథకాలు అమలు
-మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ వారసులం మేమే..
-చంద్రాపూర్ , రాజూరా ఎన్నికల సభలో సీఎం రేవంత్ రెడ్డి

ఆదిలాబాద్, నవంబర్ 16:మహారాష్ట్రలో మహా వికాస్ ఆగాడి కూటమిని గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న ఆరు గ్యారెంటీ పథకాలను పక్కా అమలు చేసి తీరుతామని సీఎం రేవంత్ రెడ్డి

అన్నారు. ఈనెల 20న జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆదిలాబాద్ జిల్లాకు ఆనుకొని ఉన్న చంద్రపూర్ జిల్లా చంద్రాపూర్, రాజురా ప్రచార సభల్లో సీఎం పాల్గొన్నారు. అదానితో కలిసి ప్రధాని మోదీ వాణిజ్య నగరమైన ముంబై ప్రాంతాన్ని దివాలా తీశారని ఆరోపించారు. ముంబై మురికివాడల్లో కార్మికులు, కూలీలు దౌర్భాగ్య పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.

శివాజీ, అంబేద్కర్ అసలు వారసులం మేమే..!

దివంగత శివసేన అధిపతి, మరాఠా యోధుడు చత్రపతి శివాజీ, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ కన్నకలలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కూటమి ముందుంటుందన్నారు. బాల్ ఠాక్రే పార్టీకి మోసం చేసి వెన్నుపోట్లతో శివసేన ను చీల్చి బీజేపీతో జత కట్టిన సీఎం ఏక్‌నాథ్ షిండేను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మోదీ.. గుజరాత్ 20 ఏళ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో సమాధానం చెప్పాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. శివాజీ, అంబేద్కర్ అసలు వారసత్వ పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. మరొకసారి బీజేపీ కూటమిని గెలిపిస్తే ముంబైతో పాటు మహారాష్ట్ర అధోగతి పాలవుతుందని హెచ్చరించారు.

రుణమాఫీ, ఉద్యోగ కల్పనలో మేమే బెస్ట్

తెలంగాణలో అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 25 రోజుల్లో రూ.18 వేల కోట్లు రుణమాఫీ చేసి రైతుల ఖాతాలో జమ చేశామని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు.

పది నెలల్లోనే 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని సీఎం అన్నారు. మహారాష్ట్ర సీఎంకు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని, ముంబై వేదికగా తాను వస్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో ఆడపడుచులందరూ ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, ఇప్పటికే రూ 3,600 కోట్లు ఆర్టీసీకి చెల్లించామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొని ప్రజలను మోసం చేసిన కేసీఆర్ లేకుండా పోయిందని సీఎం రేవంత్ అన్నారు. వేలకోట్ల ప్రజా సొమ్మును డ్యూటీ చేసిన ఘనత కేసీఆర్‌కి దక్కిందని, ఆయనను ఇప్పుడు ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ కూటమి గెలిపిస్తే 6 గ్యారంటీ పథకాలు పక్కా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాజుర అభ్యర్థి సుభాష్ గోటెను గెలిపించాలని కోరారు.

అహ్మద్ నగర్‌లో సీతక్క..

మహా ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో తెలంగాణ మంత్రులు నేతలు మహారాష్ట్రలో తిష్ట వేశారు. మంత్రి ధనసరి సీతక్క అహ్మద్?నగర్, షిరిడీలో జరిగిన ప్రచార సభల్లో పాల్గొనగా, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాందేడ్ జిల్లా బోకర్, నయాగావ్, ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ గోడెం నగేష్ చంద్రాపూర్ జిల్లాలో జరిగిన ప్రచార సభల్లో పాల్గొన్నారు. తెలంగాణ నేతలతో సరిహద్దు మహారాష్ట్రలో ఎన్నికల ప్రచార ఘట్టం వేడెక్కింది.

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

ఐదుగురు నక్సల్స్ మృతి

న్యూఢిల్లీ, నవంబర్ 16 ఛత్తీస్‌గఢ్‌లో పోలీసులకు, నక్సలైట్‌లకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు నక్సలైట్‌లు మరణించారు. భద్రతాబలగాల్లో కూడా ఇద్దరికి గాయాలయ్యాయి. వారిలో ఒకరికి కాలిలో బుల్లెట్ దిగగా, మరొకరికి తలలోకి వెళ్లింది. అయితే ఇద్దరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. కంకేర్ నారాయణపూర్ జిల్లా సరిహద్దులోని మాడ్ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుంచి భద్రతా బలగాలు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ ఇంకా కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. కాగా ఛత్తీస్‌గఢ్‌లో అతిపెద్ద నక్సల్స్ ఆపరేషన్ అక్టోబర్ 4న అబుజ్మడ్ అడవుల్లో జరిగింది. నక్సలైట్లపై నిర్వహించిన ఆ యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో 31 మంది నక్సలైట్లు మరణించారు.

ఎన్‌కౌంటర్ జరిగిన పది రోజుల తర్వాత అక్టోబర్ 14న మావోయిస్టులు విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో ఎన్‌కౌంటర్‌లో మరణించిన నక్సల్స్ 31 మంది కాదని, మొత్తం 35 మంది అని పేర్కొన్నారు. అక్టోబర్ 18న బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ మాట్లాడుతూ.. ఆ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 38 మంది నక్సలైట్లు మరణించారని తెలిపారు.

సాంస్కృతిక సారథి ఛైర్మన్‌గా గద్దర్ కూతురు



హైదరాబాద్, నవంబర్ 16:తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్‌గా గద్దర్ కుమార్తె డాక్టర్ గుమ్మడి వెన్నెలను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

కాగా, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సాంస్కృతిక కళాకారులకు గుర్తింపు, ఉపాధిని కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథిని ఏర్పాటు చేశారు. ఇందులోని కళాకారులు కళాబృందాలుగా ఏర్పడి సామాజిక దురాచారాలు, మూఢనమ్మకాలపై వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారు.

అంతే కాకుండా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలను సాంస్కృతిక సారథి కళాకారులతో ప్రచారం చేయిస్తారు. కళా ప్రదర్శనలకు అనువైన శిక్షణనివ్వడానికి, వర్క్ షాపులు నిర్వహించడానికి సాంస్కృతిక సారథి సమన్వయ బాధ్యతలు నిర్వహిస్తుంది. గ్రామ గ్రామాన అట్టడుగు స్థాయిలో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేరేలా ఈ పథకం పనిచేస్తుంది.

బీజేపీ మూసీ నిద్ర ప్రారంభం !

హైదరాబాద్, నవంబర్ 16: తెలంగాణ రాజకీయాల్లో మూసీ వివాదం మరో లెవల్‌కు వెళ్లింది. సియోల్ తరహాలో హైదరాబాద్‌లో మూసీని పునరుజ్జీవింపజేస్తామంటూ తెలంగాణ లోని రేవంత్ సర్కార్ చెబుతోంది.. ఇందుకోసం ఆయన ఈనెల ఎనిమిదో తేదీన నల్గొండ జిల్లాలోని మూసీ నదీ పరీవాహక ప్రాంతంలో పాదయాత్ర చేశారు రేవంత్. మూసీ పునరుజ్జీవానికి అడ్డుపడితే బుల్డోజర్లతో తొక్కిస్తామని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

రేవంత్ కామెంట్స్‌కు బీజేపీ నేత, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మూసి ప్రాంతం పేదలకు మనోధైర్యం కల్పించేందుకు, వారికి అండగా ఉంటానని కిషన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. సీఎం వ్యాఖ్యలను తప్పుబట్టిన కిషన్ రెడ్డి.. బుల్డోజర్లు వస్తే చావడానికైనా సిద్ధమేనని చెప్పారు.

ఈ క్రమంలోనే మొన్న మూసి వద్దా నిద్రపోగలరా అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన సవాల్ ను స్వీకరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దానికి తగినట్లుగా మూసీ పరివాహక ప్రాంతాల్లో బీజేపీ నిద్ర కార్యక్రమం చేపట్టారు.

ఈ రోజు రాత్రి అంబర్‌పేట్ తులసి రామ్ నగర్ మూసి పేదల నివాసం ప్రాంతంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహా ముఖ్యనేతలు బస్తీ నిద్ర చేయనున్నారు.

కిషన్ రెడ్డితో పాటు, బీజేపీ ఎంపీలు ఈటెల రాజేందర్, లక్ష్మణ్, కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఇతర నేతలు మూసి ఏరియాలోని 20 ప్రాంతాల్లో రాత్రి బస చేయనున్నారు. శనివారం సాయంత్రం ఆరు గంటల నుంచి ఆదివారం ఉదయం 9 గంటల వరకు బీజేపీ నేతలు ఆయా ప్రాంతాల్లో రాత్రి బస చేయనున్నారు.

అంబర్‌పేటలోని తులసీ రాంనగర్‌లో కిషన్ రెడ్డి, ఓల్డ్ మలక్‌పేటలోని శాలివాహననగర్‌లో కె.లక్ష్మణ్, ఎల్బీ నగర్‌లోని గణేశ్ నగర్‌లో ఈటల రాజేందర్, రాజేంద్రనగర్‌లోని హైదర్‌షా కోటలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, అఫ్జల్‌గంజ్‌లోని రెసిడెన్షియల్ హౌసింగ్ బస్తీలో బీబీ పాటిల్ బస చేయనున్నారు. వారితో పాటు ఆయా ప్రాంతాల స్థానిక నేతలు కూడా బస చేస్తారు.

జీశాట్ ఉపగ్రహాన్ని నింగిలోకి మోసుకెళ్లనున్న ఫాల్కన్-9..

తొలిసారిగా స్పేస్‌ఎక్స్‌తో ఇస్రో జట్టు..!

న్యూఢిల్లీ, నవంబర్ 16 భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ)త్వరలో శాటిలైట్‌ని నింగిలోకి పంపనున్నది. ఇటీవల వరుస విజయాలతో ఊపుమీదున్న ఇస్రో తొలిసారిగా ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థ సహాయం తీసుకోనున్నది. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ సహాయంతో భారీ ఉపగ్రహాన్ని నింగిలోకి ప్రవేశపెట్టాలని యోచిస్తున్నది. ఇటీవల ఇస్రో పలు దేశాలకు చెందిన రాకెట్లను నిర్ణీత కక్షలో ప్రవేశపెడుతూ.. భారీగానే ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నది. తాజాగా భారత్‌కు చెందిన శాటిలైట్‌ని అంతరిక్షంలోకి స్పేస్‌ఎక్స్ కంపెనీని సహాయం కోరుతున్నది. ఇస్రో భారీ ఉపగ్రహాలను మార్క్-3 ద్వారా నింగిలోకి తీసుకెళ్తుంది. మార్క్-3 రాకెట్ 4వేల కిలోల బరువున్న ఉపగ్రహాలను మాత్రమే భూస్థిర కక్ష్యలో ప్రవేశపెట్టే సామర్థ్యం ఉంది.

అయితే, ఇస్రో కమ్యూనికేషన్ శాటిలైట్ అయిన జీశాట్ ఎన్2ని నింగిలోకి తీసుకెళ్లాల్సి ఉంది. ఈ రాకెట్ బరువు 4700 కిలోల బరువు ఉంటుంది. ఈ క్రమంలో స్పేస్‌ఎక్స్ సహాయం కోరుతున్నది. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9 రాకెట్ జీశాట్-ఎన్2 ఉపగ్రహాన్ని అంతరిక్షంలో ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నది. స్పేస్‌ఎక్స్ రాకెట్‌ని ఉపయోగించుకొని ఇస్రో చేపడుతున్న తొలి వాణిజ్యపరమైన ఉపగ్రహ ప్రయోగం ఇదేకావడం విశేషం. ఇదిలా జీశాట్-ఎన్2 శాటిలైట్ విమానాల్లో ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఉపయోగపడ ఎతుంది. అలాగే, భారత్‌లోని మారుమూల ప్రాంతాలకు సైతం ఇంటర్నెట్‌ని విస్తరించనున్నది.

అమెరికా అధ్యక్షుడిలా మన ప్రధానికీ మతి పోయిందేమో : రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, నవంబర్ 16 అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మాదిరిగానే ప్రధాని నరేంద్రమోదీకి జ్ఞాపకశక్తి లాస్ అయిందని కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ మధ్య మేం ఏది మాట్లాడితే మోదీ కూడా అదే మాట్లాడుతున్నారని, బహుశా ఆయనకు జ్ఞాపకశక్తి నశించి ఉంటుందని ఆయన అన్నారు.

'ఇటీవల ప్రధాని మోడీజీ స్పీచ్ విన్నట్టు నా చెల్లి నాతో చెప్పింది. ఈ మధ్యన మేమేం మాట్లాడినా ఆయనా అదే చెప్తున్నారని తెలిపింది. బహుశా ఆయనకు మెమరీ లాస్ అయిందేమో. జో బైడెన్ సైతం జెలెన్ స్కీ వస్తే రష్యా ప్రెసిడెంట్ పుతిన్ వచ్చినట్టు చెప్పారు. ఆయనలాగే మన ప్రధానికి కూడా మతి పోయిందేమో' అని మహారాష్ట్ర సభలో రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు.

ఢిల్లీలో మరింత పెరిగిన కాలుష్యం.. నగరాన్ని కప్పేసిన పొగమంచు..

న్యూ డిల్లీ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకు పెరుగుతున్నది. గాలిలో తేమ పెరిగినా కొద్ది కాలుష్యం తీవ్రమవుతున్నది. ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎఖిఎ) 300 దాటింది. భజన్‌పురా ఏరియాలో ఉదయం 10 గంటలైనా మంచుకప్పుకుని చీకటి చీకటిగానే ఉంది.రోడ్లపై విజుబిలిటీ సరిగా లేక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఎయిర్ పొల్యూషన్‌ను తగ్గించేందుకు ఢిల్లీ సర్కారు, అధికార యంత్రాంగం ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం పెద్దగా కనిపించడం లేదు. గ్రేవ్ నియమాలు కూడా పొల్యూషన్‌ను కంట్రోల్ చేయలేకపోతున్నాయి. ఉదయం 10 గంటల సమయంలో భజన్‌పురాలో పొగమంచు కమ్ముకుని ఉన్న దృశ్యాలు కింది వీడియోలో మీరు కూడా చూడవచ్చు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ఫైర్

హైదరాబాద్, నవంబర్ 16:కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. కిషన్ రెడ్డి ముందు మొద్దునిద్ర విడిచిపెట్టాలని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకే కిషన్ రెడ్డి మూసీ నిద్ర చేపట్టారని పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. మూసీ కాలువ వాసన చూసి అయినా దైవ సాక్షిగా వాస్తవాలు చెప్పాలన్నారు.

'రాష్ట్రానికి నిధులు మంజూరు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యంగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి తీసుకొచ్చావా.. మీరు అసలు తెలంగాణ బిడ్డేనా.. మీరు ఒక్కసారి డీఎన్ఏ పరీక్ష చేసుకోండి. పాంప్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర బిల్లు ఎలా పాస్ అయ్యిందో మీకు తెలుసా.. ఆ రోజులు మరచిపోయారా అని' మంత్రి పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు. 'రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటును మీరు వ్యతిరేకిస్తున్నారా.. కలెక్టర్‌పై దాడిని ఖండించని మీరు కేంద్ర మంత్రిగా ఉండే అర్హత కోల్పోయారు. కలెక్టర్, అధికారులపై దాడి చేసిన వారు, చేయించిన వారిని వదిలే ప్రసక్తే లేదు. ఈ ఘటనపై మీ వైఖరి ఏంటో చెప్పాలి. మీ పార్టీ స్టాండ్ ఏంటో బహిరంగపరచాలి. కేంద్రమంత్రిగా రాష్ట్రానికి ఏం చేశావ్. ఎంఎంగా సికింద్రాబాద్‌కు ఏం చేశావ్. ఇదే అంశంపై దమ్ముంటే బహిరంగ చర్చకు రా అని' పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు.

నిజామాబాద్ జిల్లాలో ప్రారంభమైన వరి నాట్లు

-ఓ వైపు వానాకాలం వరి కోతలు.. మరో వైపు యాసంగి సాగుకు ఏర్పాట్లు
-మంజీరా తీరంలో ఊపందుకున్న సెకండ్ సీజన్

నిజామాబాద్, నవంబర్ 16: తెలంగాణలో ఒక వైపు వరి కోతలు ఇప్పుడిప్పుడే ఊపందుకున్నాయి. మరో వైపు వానాకాలం సీజన్ పంటకు సంబంధించిన వరి విక్రయాల్లో రైతులు తలమునకలయ్యారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోళు కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో ఒక్క ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో యాసంగి పంటలకు రైతులు సిద్ధమయ్యారు. నిజామాబాద్, కామరెడ్డి జిల్లాల్లో యాసంగి సాగు ముందస్తుగా ప్రారంభమైంది. పలుచోట్ల వరి నాట్లు వేస్తున్నారు. రాష్ట్రంలో యాసంగి పంటల సాధారణ సాగు 54,93,444 ఎకరాలు కాగా, ఒక్క నిజామాబాద్ జిల్లాలో 8.1 లక్షల ఎకరాలు సాగు అవుతుంది. అయితే రాష్ట్రంలో ఇంకా ఎక్కడా యాసంగి సాగు ప్రారంభం కాలేదు. ధాన్యం విక్రయాల్లో తలమునకలయ్యారు.

వరి మళ్లు సిద్ధం

రాష్ట్రంలో వానా కాలం సీజన్‌కు సంబంధించి వరి కోతలు, కొనుగోళు జరుగుతున్నాయి. కానీ నిజామాబాద్ జిల్లాలో యాసంగి సాగుకు సంబంధించి వరి నాట్లు ప్రారంభమయ్యాయి. ఖరీఫ్ కోతలు పూర్తి చేసుకుని, దుక్కి దున్ని వరి మడులు సిద్ధం చేశారు. వారం రోజుల కిందటే వరి నాట్లు మొదలయ్యాయి. ఇక్కడి రైతాంగం ఎవరిపై ఆధారపడకుండా స్వతహాగా సాగు చేసుకుంటుంటారు. ఎక్కువ మంది రైతులు సేంద్రియ సాగు వైపు మొగ్గుచూపుతున్నారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు ఎనిమిది లక్షల ఎకరాల్లో ఈసారి రబీ సీజన్ లో వరి సాగయ్యే పరిస్థితులు ఉన్నాయి.

కామారెడ్డి జిల్లాలో 3 లక్షల 40 వేల ఎకరాల్లో, నిజామాబాద్ జిల్లాలో 4 లక్షల 70 వేల ఎకరాల్లో సాగు చేయనున్నారు.

మంజీరా తీరా ప్రాంతంలో..

మంజీరా నది తీరంలోని బోధన్, వర్ని, బాన్సువాడ, రెంజల్ ప్రాంతాల్లో అత్యధికంగా వరి సాగు చేస్తారు. 90 శాతం వరి సాగు జరిగితే మిగతా 10 శాతం మాత్రమే ఇతర పంటలు సాగు చేస్తారు. ఇక్కడి నుంచి పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్నాటకలకు పెద్ద ఎత్తున నాణ్యమైన వరి ధాన్యం సరఫరా జరుగుతుంది. దీంతో పాటు సిరికొండ, ధర్పల్లి, బాల్కొండ, కమ్మర్పల్లి, ఏర్గట్ల మండలాల్లో కూడా ముందస్తుగా యాసంగి సాగు మొదలు పెట్టారు.

మంజీరా నది తీర ప్రాంతాల్లో పుష్కలమైన సాగునీరు వుంటుంది. దీనికి తోడు అక్కడ భూములు వరి సాగుకు అనుకూలంగా ఉంటాయి. మంజీరా నదిపై నిర్మించిన నిజాం సాగర్ ప్రాజెక్టు, అతి పెద్ద ప్రాజెక్టు శ్రీరాంసాగర్ తో పాటు చిన్న ప్రాజెక్టులు, గుత్పా, అలిసాగర్ లాంటి పెద్ద ఎత్తిపోతలు కలిపి 60 కి పైగా ఎత్తిపోతలు ఉన్నాయి. పూర్తిగా నీటి ఆధారంగా సాగయ్యే వరికి సరిపడా సాగునీటికి లోటు లేదు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం-భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో

కిన్నెర ఆర్ట్ థియేటర్స్

సంప్రదాయ కళల ఉత్సవం

TRADITIONAL ART FORM FESTIVAL

2024 నవంబర్, 19 నుండి 22వ తేదీ వరకు ప్రతిరోజు సా॥ 6 గంటలకు
రవీంద్రభారతి (మెయిన్ హాల్), హైదరాబాద్

మంగళవారం 19 నవంబర్ 2024
సా॥ 6:00 నుండి 6:30 : ప్రారంభోత్సవం
సా॥ 6:30 నుండి 7:00 : పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీ కనక రాజు శిష్యులు- శ్రీ సుదర్శన్ బృందంచే గుస్సాడి నృత్యం, ఆసిఫాబాద్, కొమరంభీమ్ జిల్లా
సా॥ 7:00 నుండి 7:30 : శ్రీ రాజయ్య బృందంచే - కొమ్ము కోయ - చింతూరు, భద్రాచలం జిల్లా.
సా॥ 7:30 నుండి 8:30 : తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం సమర్పించు జానపద సంగీత, నృత్య వైభవం - సమర్పణ : శ్రీ వంగ శ్రీనివాస్ గౌడ్

బుధవారం 20 నవంబర్ 2024
సా॥ 6:00 నుండి 6:45 : శ్రీ దొంతగాని వేంకటేశ్వర్లు బృందంచే (గుళ్ళపవాడు, సూర్యాపేట జిల్లా) సీతా కల్యాణం బుర్రకథ
సా॥ 6:45 నుండి 7:15 : సభాకార్యక్రమం
సా॥ 7:15 నుండి 8:30 : డా॥ వేదాంతం రామలింగశాస్త్రి బృందంచే భక్త ప్రహ్లాద - కూచిపూడి యక్షగానం

గురువారం 21 నవంబర్ 2024
సా॥ 6:00 నుండి 7:00 : చయ నాటక బృందంచే (అనంతపురం) పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీ దిలవాయి చలపతిరావు సమర్పించు సుందరకాండ తోలుబొమ్మలాట - దర్శకత్వం: శ్రీ యస్. చితంబర రావు, ధర్మవరం
సా॥ 7:00 నుండి 7:30 : సభాకార్యక్రమం
సా॥ 7:30 నుండి 8:30 : శ్రీ ఆంజనేయస్వామి బృందం (గద్వాల్) సమర్పించు మైరావణ వధ తోలుబొమ్మలాట - దర్శకత్వం : శ్రీ కె. ప్రసాద్

శుక్రవారం 22 నవంబర్ 2024
సా॥ 6:00 నుండి 7:00 : పద్మశ్రీ పురస్కార గ్రహీత శ్రీమతి ఉమామహేశ్వరి భాగవతారిణి గారిచే రుక్మిణీ కల్యాణం - హరికథాగానం
సా॥ 7:00 నుండి 7:30 : సభాకార్యక్రమం
సా॥ 7:30 నుండి 8:30 : శ్రీమతి పద్మాలయ ఆచార్య భాగవతారిణి -నాగర్‌కర్నూల్ గారిచే పార్వతి కల్యాణం - హరికథాగానం

డా॥ ఆర్. ప్రభాకరరావు, ఐ.పి.ఎస్. (ల). అధ్యక్షులు — మద్దాళి రఘురామ్, కార్యదర్శి

TGSET-2024 ఫలితాలు విడుదల !

హైదరాబాద్, నవంబర్ 16:టీజీసెట్ 2024 ఫలితాలను తాజాగా విడుదల అయ్యాయి. టీజీసెట్ 2024 ప్రొవిజనల్ కి ఇటీవల విడుదలైన సంగతి తెలిసిందే. కాగా, తాజాగా, హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం టీజీసెట్ ఫలితాలు విడుదల చేసింది. అభ్యర్థుల ఫలితాలు టీజీసెట్ అధికారిక వెబ్‌సైట్‌లో ఉంచారు.

పరీక్షకు మొత్తం 33వేల 494 మంది దరఖాస్తు చేసుకోగా 26వేల 294 మంది పరీక్షలకు హాజరయ్యారు. టీజీసెట్ ఫలితాల్లో 1,884 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. ఫలితాలకోసం అభ్యర్థులు ఎఊఇఇ అధికారిక వెబ్సైట్ (www.telanganaset.org లో చూసుకోవచ్చని అధికారులు తెలిపారు.

మూర్ఛరోగం పట్ల అవగాహన పెంచుకోలేమా !

(17 నవంబర్ "జాతీయ మూర్ఛరోగ దినం" సందర్భంగా)

మెదడుకు అకస్మాత్తుగా, అనియంత్రిత విద్యుత్తు సంభవించుట (ఫిట్స్) వల్ల వచ్చే దీర్ఘకాల నాడీ సంబంధ రుగ్మతను మూర్ఛ వ్యాధి లేదా ఎపిలెప్సీ అంటారు. ఈ వ్యాధిగ్రస్తుల ప్రవర్తన, కదలికలు, భావాలు, స్పృహ కోల్పోవడం లేదా స్పృహ స్థాయిలు మారుతూ ఉంటాయి. పునరావృతం కాగల మూర్ఛలు వచ్చినపుడు ఎపిలెప్సీ నిర్ధారించబడుతుంది. తలకు గాయాలు కావడం, ఆల్కహాల్ పాయిజనింగ్, ఆక్సీజన్ లేకపోవడం, కొన్ని ప్రత్యేక మందులు తీసుకోవడం, విపరీతమైన ఉష్ణోగ్రతలు, రక్తంలో గ్లూకోజ్ చాలా తక్కువగా ఉండడం లాంటి ప్రధాన కారణాలు మూర్ఛ రోగానికి దారి తీస్తాయి. వయో, లింగ, జాతి భేదాలు లేని మూర్ఛ రోగం అల్పాదాయ, మధ్యాదాయ దేశాల్లో (75 శాతం వరకు) అధికంగా కనిపిస్తున్నది. మందులతో నయం కాని సందర్భాల్లో శస్త్ర చికిత్స చేసి నియంత్రణ చేయవచ్చు. కొంత మందిలో జీవితకాలం పాటు చికిత్సలు కొనసాగించాల్సి రావచ్చు.

భారత్‌లో ఎపిలెప్సీ కేసులు ఎక్కువే:

ఇలాంటి ప్రమాదకర మూర్ఛ రోగం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ప్రతి ఏట నవంబర్ 17న భారతదేశవ్యాప్తంగా "జాతీయ మూర్ఛ రోగ దినం లేదా నేషనల్ ఎపిలెప్సీ డే"ను నిర్వహించుటమే కాకుండా నవంబర్ మాసాన్ని జాతీయ ఎపిలెప్సీ అవగాహన మాసంగా పాటించడం కొనసాగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 7 కోట్లు (ప్రతి వెయ్యి మందిలో 5 – 9 మందికి), ఇండియాలోనే 1.2 కోట్ల మూర్ఛ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు అంచనా. భారత్‌లో 8 – 12 ఏండ్ల వయస్సు కలిగిన బాలలు వెయ్యిలో 22 మంది చిన్నారుల్లో మూర్ఛ రుగ్మత కనిపిస్తుంది. మూర్ఛ రోగ నిర్ధారణ, చికిత్స, వ్యాధిగ్రస్తులకు చేయూత ఇవ్వడం లాంటి అంశాలను అవగాహన పర్చడానికి జాతీయ మూర్ఛ రోగ దినం వేదికలు ఉపయోగపడుతున్నాయి.

జాతీయ మూర్ఛరోగ దిన లక్ష్యాలు – చికిత్స మార్గాలు:

ఎపిలెప్సీకి సంబంధించిన ప్రధాన అంశాల్లో అవగాహన, వ్యాధిగ్రస్తులు ఎదుర్కొంటున్న సవాళ్లు, రోగులకు/కుటుంబాలకు సహాయం చేయడం, మూర్ఛ రోగం పట్ల దురభిప్రాయాలను రూపుమాపుతూ ధైర్యాన్నివ్వడం, చికిత్స వివరాలు తెలుపడం, సదస్సులు/కార్యశాలలు/చర్చలు/వీధి ప్రదర్శనలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలు చేపట్టవచ్చును. ఎపిలెప్సీని నయం చేయడానికి ఆంటీఎపిలెప్సీ ఔషధాలు వినియోగిస్తారు. ఈ మందులు పని చేయని స్థితిలో శస్త్ర చికిత్సలు చేయడం కూడా జరుగుతుంది. కొన్ని కేసుల్లో ఆహార నియమాల మార్పులు, జీవనశైలి మార్పులు, మానసిక ధైర్యం ఇవ్వడం లాంటివి కూడా సత్ఫలితాలను ఇవ్వవచ్చు.

నియంత్రించగల మూర్ఛ రోగం పట్ల అపోహలను తొలగిస్తూ, సమాజంలో వారికి తగు ప్రాధాన్యం లేదా ధైర్యాన్ని నూరిపోస్తూ, సహానుభూతిని అందిస్తూ, అవగాహనలను కొనసాగిస్తూ, రోగగ్రస్తమైన కుటుంబాలకు చేయూతనిస్తూ, వైద్య చికిత్సలను అవగాహన పరుస్తూ, వారి జీవన ప్రమాణాలను పెంచే ప్రయత్నాలను చేద్దాం, వారికి మేమున్నామనే ధైర్యాన్ని కలిగిద్దాం.

– డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

అర్బన్ కంపెనీతో మహిళా పారిశ్రామికవేత్తల వేదిక ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబర్ 16మహిళా పారిశ్రామికవేత్తల వేదిక (డబ్ల్యూఈపీ) తన అవార్డ్ టు రివార్డ్ కార్యక్రమం ద్వారా బ్యూటీ–వెల్‌నెస్ రంగంలో వాణిజ్యాన్ని విస్తరించుకునేలా మహిళల నేతృత్వంలోని ఎంఎస్ఎంఈలకు చేయూతనివ్వడానికి ప్రయోగాత్మక ప్రాజెక్టును ప్రారంభించింది. మైక్రోసేవ్ కన్సల్టింగ్ తన ప్రాథమిక అధ్యయనంలో నాలుగు రంగాలను కీలకమైనవిగా గుర్తించింది. బ్యూటీ–వెల్ నెస్, వస్త్ర తయారీ, చిల్లర వర్తకం, ఆహార పానీయ రంగాల్లోనే మహిళల నేతృత్వంలోని ఎంఎస్ఎంఈలు లక్షకు పైగా ఉన్నాయి. బ్యూటీ–వెల్ నెస్ రంగంపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తూ ప్రయోగాత్మక ప్రాజెక్టును ప్రారంభించారు. దీని ద్వారా.. వారికి నైపుణ్యాల మెరుగుదల– అభ్యసన సదుపాయాలను ఒకేచోట అందించడంతోపాటు మౌలిక అంశాల అభివృద్ధి, దేశవ్యాప్తంగా మహిళా ఎంఎస్ఎంఈలను ఉన్నతీకరించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఇతర కీలక భాగస్వాములతో సమన్వయం చేసుకుంటూ అర్బన్ కంపెనీ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహిస్తుంది. సూక్ష్మ సంస్థల్లో పని చేస్తున్న మహిళలను గుర్తించడంతోపాటు వారి వ్యాపారాల వృద్ధికి దోహదపడుతుంది. సార్వత్రిక దరఖాస్తుల ఆధారంగా ఓ బృందాన్ని ఎంపిక చేసి ఈ ప్రక్రియను ప్రారంభిస్తారు. నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ఢిల్లీ నుంచి 25 మంది మహిళలను ఎంపిక చేస్తారు. సమగ్ర శిక్షణ, వారి సెలూన్ వ్యాపారాన్ని పెంచుకునేలా అవకాశాలు కల్పించడం, సౌందర్య రంగంలో అత్యున్నత విజయాలు సాధించేలా ప్రోత్సహిస్తూ.. ఈ కార్యక్రమం ఆ మహిళలను సాధికారులను చేస్తుంది.

2018లో నీతిఆయోగ్ లో సమష్టి వేదికగా మహిళా పారిశ్రామికవేత్తల వేదిక (డబ్ల్యూఈపీ) ఏర్పడింది. అది 2022లో ప్రభుత్వ–ప్రైవేటు భాగస్వామ్యంగా మారింది. మహిళల నేతృత్వంలో అభివృద్ధిని సాకారం చేస్తూ.. దేశంలో మహిళా పారిశ్రామిక వ్యవస్థను బలోపేతం చేయడం దీని లక్ష్యం. ప్రభుత్వ, వ్యాపార, మానవీయ, పౌరసమాజ వ్యవస్థలకు ఇది ఓ వేదికగా నిలుస్తుంది. తద్వారా ఉన్నతీకరణ చెందిన, సుస్థిరమైన, ప్రభావవంతమైన కార్యక్రమాల లక్ష్యానికి అనుగుణంగా వాటిని మేళవించి సమన్వయం సాధిస్తుంది. ఇది మహిళా పారిశ్రామికవేత్తలపై విస్తృతమైన ప్రభావం చూపుతుంది. దేశంలో మహిళా పారిశ్రామిక వేత్తలను బలోపేతం చేయడానికి 20కి పైగా ప్రభుత్వ–ప్రైవేటు రంగ భాగస్వాములు డబ్ల్యూఈపీలో ఉన్నారు. సమష్టి వేదికగా ప్రస్తుత భాగస్వాములకు అవకాశాన్ని అందించి.. వ్యవస్థాపక వృద్ధి కోసం అత్యావశ్యకమైన ఆరు సంస్థాగత లక్ష్యాలను సాధించడంలో సమన్వయ సహకారాన్ని అందిస్తుంది. ఆ ఆరు అంశాలు– ఆర్థిక వనరుల లభ్యత, మార్కెట్ అనుసంధానత, శిక్షణ–నైపుణ్యాభివృద్ధి, మార్గనిర్దేశం, వ్యవస్థాగత చర్యలు, వాణిజ్యాభివృద్ధి సేవలు.

అవార్డ్ టు రివార్డ్ కార్యక్రమాన్ని ప్రారంభించడం ద్వారా.. భాగస్వామ్యాన్ని సంస్థాగతీకరించే దిశగా 2023లో డబ్ల్యూఈపీ నిర్ణయాత్మకమైన ముందడుగు వేసింది. దీనికింద, భాగస్వాములందరూ ఒకచోటికి రావడం ద్వారా మహిళా వ్యవస్థాపకుల నిర్దిష్ట అవసరాలను తీర్చడంతో పాటు వారి విజయానికి ప్రోత్సాహం లభిస్తుంది. ఇది కార్యాచరణకు సిద్ధంగా ఉన్న వ్యవస్థ. అర్థవంతమైన ప్రభావాన్ని చూపేలా నిర్దిష్ట కార్యక్రమాల రూపకల్పనకు సహకరించేలా భాగస్వామ్య పక్షాలకు వీలు కల్పిస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా బ్యూటీ–సెలూన్ పరిశ్రమలో మహిళా వ్యవసాపకుల సాధికారత కోసం డబ్ల్యూఈపీ, అర్బన్ కంపెనీ కట్టుబడి ఉన్నాయి.

డబ్ల్యూఈపీలో ఇప్పటికే 30,000 మంది మహిళా వ్యవస్థాపకులున్న నేపథ్యంలో.. అర్బన్ కంపెనీతో ఈ భాగస్వామ్యం ఓ వినూత్న ప్రభుత్వ–ప్రైవేటు సమన్వయంగా నిలుస్తుంది. బ్యూటీ – వెల్ నెస్ రంగంలో మహిళలను ప్రోత్సహించి, వారికి చేయూతనివ్వడం దీని లక్ష్యం. ఈ ప్రభుత్వ–ప్రైవేటు సహకారం మహిళలకు తమ వ్యాపారాలను స్వతంత్రంగా నిర్వహించుకునే నైపుణ్యాలు, జ్ఞానాన్ని అందించడం మాత్రమే కాకుండా.. కొత్త అవకాశాలు కల్పించి, ఆదాయాన్ని పెంచుకోవడానికి కూడా మార్గం సుగమం చేస్తుంది.

''మహిళల నేతృత్వంలోని అభివృద్ధిని సాధించాలంటే మహిళా వ్యవస్థాపకులకు ప్రోత్సాహం అందించడం కీలకమైనది. శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, వనరుల లభ్యత, మార్గనిర్దేశం, వ్యవస్థాగతమైన సహకార లభ్యతలతో మహిళా వ్యవస్థాపకులకు డబ్ల్యూఈపీ సమగ్రమైన చేయూత అందిస్తుంది. ఈ నిరంతర సహకారం వారి వ్యవస్థాపక ప్రస్థానాన్ని వేగవంతం చేయడానికి అవకాశం కల్పిస్తుంది. బ్యూటీ–వెల్ నెస్ రంగంలో మహిళల సంఖ్య ఎక్కువ. వారు ఈ రంగంలో మరింత లాభదాయకమైన సంస్థలను నిర్మించడం అత్యంత కీలకమైన అంశం. అర్బన్ కంపెనీతో మా భాగస్వామ్యం.. ఆ రంగంలో మహిళల కోసం పటిష్టమైన వ్యవస్థను రూపొందించే దిశగా కీలకమైన ముందడుగు. సుస్థిరమైన వ్యాపారాల ఏర్పాటు కోసం వారికి అవకాశం కల్పిస్తుంది" అని నీతి ఆయోగ్ ప్రధాన ఆర్థిక సలహాదారు, డబ్ల్యూఈపీ మిషన్ డైరెక్టర్ శ్రీమతి అన్నా రాయ్ అన్నారు.

కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు : కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 16: కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇవాళ బీఆర్ఎస్ పార్టీకి పల్లెల్లో, పట్టణాల్లో లక్షలాది మంది కార్యకర్తలు ఉన్నారని కేటీఆర్ తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

మీ అందరికీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు తెలుసు. ఏ జరుగుతోందో మీకు తెలుసు. మీకు ఒక్క విషయం ప్రత్యేకంగా గుర్తు చేస్తున్నాను. రాష్ట్ర ఏర్పడిన సమయంలో హైదరాబాద్‌లో ముఖ్యంగా రాజేంద్ర నగర్‌తో పాటు పలు నియోజకవర్గాల్లో అనుమానాలు ఉండేది. హైదరాబాద్‌కు పెట్టుబడులు రావు.. ఉన్న పెటుబడులు తరలిపోతాయి.. అభివృద్ధి కుంటుపడతది.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటది. హిందూ ముస్లింల మధ్య గొడవలు జరుగుతాయని ప్రచారాలు జరుగుతుండేవి. కానీ కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి మన కులంగా, సంక్షేమమే మన మతంగా అందర్నీ కలుపుకొని పోయి సమపాలల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారు. ఆ విధంగా పదేండ్లు నాటి సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని పరిపాలించారు. దీంతో అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని కేటీఆర్ గుర్తు చేశారు.

ఎమ్మెల్యేలు పార్టీని వదిలిపెట్టిపోయినా.. పదవుల కోసం పోయినా మేం మాత్రం మీతో ఉంటామని పార్టీని వదిలిపెట్టకుండా ఉన్న గులాబీ సైనికులకు శిరసు వంచి నమస్కరిస్తున్నాను. కష్టాలు అందరికి వస్తాయి. గెలుపోటములు కొత్తకాదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు ఆయన వెంట పిడికెడు మంది ఉండే. ఇవాళ లక్షలాది కార్యకర్తలు ఉన్నారు. పల్లె పట్టణాల్లో బీఆర్ఎస్ పార్టీ విస్తరించింది. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. బీఆర్ఎస్ అంటే ఒక సామాన్య శక్తి కాదు. కొందరు పిచ్చి కలలు కంటున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను ఫినిష్ చేస్తా అని రేవంత్ రెడ్డి అంటున్నారు. నీలాగా ఈ 24 ఏండ్లలో చాలా మంది ప్రగ్భలాలు పలికారు.. పిచ్చి ప్రేలాపనలు చేశారు. కేసీఆర్‌ను ఫినిష్ చేస్తా అన్నవారే ఫినిష్ అయ్యారు. చరిత్రలోకి తొంగి చూడా లని రేవంత్‌ను కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కేసీఆర్ నడుం బిగించకపోతే ఇవాళ సీఎంగా రేవంత్ ఉంటుండేనా అని ఆలోచించాలి. అధికారం, పదవులు తాత్కాలికం. కానీ ప్రజల గుండెల్లో స్థానం శాశ్వతంగా ఉంటుంది. అది కేసీఆర్‌కు మాత్రమే సొంతమనే మాట విజ్ఞప్తి చేస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.

బాసర ఆర్జీయూకేటీ ముట్టడి.. ఏబీవీపీ కార్యకర్తలు అరెస్ట్

బాసర, నవంబర్ 16 విద్యార్థిని ఆత్మహత్యపై బాసర ఆర్జీయూకేటీ (ఖీఉజఐ) ముట్టడికి ఏబీవీపీ పిలుపునిచ్చింది. దీంతో విద్యాలయం వద్ద అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధాన ద్వారం వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఏబీవీపీ కార్యకర్తలు తరలివస్తుండటంతో బాసర రైల్వే స్టేషన్, అమ్మవారి ఆలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వచ్చినవారిని వచ్చినట్లు అరెస్టు చేసి సమీపంలోని పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. అమ్మవారి దర్శనానికొచ్చిన భక్తులను కూడా అనుమానంతో అదుపులోకి తీసుకుంటున్నారు. మీడియా ప్రతినిధులపై కూడా పోలీసులు ఆంక్షలు విధించారు. జర్నలిస్టుల సెల్‌ఫోన్లు తీసుకుని వీడియోలను డిలీట్ చేశారు. ఇక నిజామాబాద్‌లోనూ ఏబీవీపీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చస్త్రశారు.

ఈ నెల 11న ఆర్జీయూకేటీలో పీయూసీ సెకండియర్ చదువుతున్న స్వాతిప్రియ ఆత్మహత్య చేసుకున్నది. సోమవారం ఉదయం తోటి విద్యార్థినులు టిఫిన్ చేయడానికి పిలువగా రానని చెప్పింది. అనంతరం అరగంట తర్వాత తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకుని కనిపించింది. కాగా, విద్యార్థిని గదిలో పోలీసులు ఓ లేఖను స్వాధీనం చేసుకున్నారు. అయితే తమ కుమార్తే బలవన్మరణానికి అధికారులు నిర్లక్ష్యమే కారణమని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపించారు. స్వాతిప్రియ రూమ్‌లో ఉంటున్న స్నేహితురాలికి, మరో విద్యార్థికి గొడవ జరిగిందని, దీనిపై తమ కూతురు గట్టిగా మాట్లాడితే ఆ విద్యార్థి ఆమెను బెదిరించాడన్నారు. ఈ విషయమై తాము అధికారులకు ఫిర్యాదు చేశామని, తర్వాత అతడిని సస్పెండ్ కూడా చేశారన్నారు. ఆ విద్యార్థి బెదిరిస్తున్నా అధికారులు పట్టించుకోనందువల్లే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకున్నదని ఆరోపించారు. అయితే ఘటనకు బాధ్యులైన వారిని శిక్షించాలంటూ విద్యాలయం వద్ద ఏబీవీపీ నాయకులు ఆందోళనకు దిగారు. వారిపై భద్రతా సిబ్బంది దాడిచేయడంతో పలువురికి గాయాలయ్యాయి. దీనికి నిరసగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు ఏబీవీపీ పిలుపునిచ్చింది.

రోడ్డు ప్రమాదంలో నవ దంపతులతో సహా ఏడుగురు మృతి

బిజ్నోర్, నవంబర్ 16: ఉత్తరప్రదేశ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో నవ దంపతులు మృతిచెందారు.

వారితో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న మరో అయిదు మంది ఆ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఓవర్ టేకింగ్ చేస్తున్న సమయంలో.. ఆటోను కారు ఢీకొన్నది. కారు ఢీకొన్న తర్వాత.. సమీపంలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఆటో ఢీకొట్టింది. శనివారం తెల్లవారు జామున రెండు గంటలకు ఈ ప్రమాదం జరిగింది. డెహ్రాడూన్–నైనిటాల్ హైవేపై ఈ ఘటన జరిగినట్లు పోలీసులు చెప్పారు.

కారు వేగంగా ఢీకొట్టడంతో.. ఆటోరిక్షాలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా కిందపడిపోయారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు అక్కడిక్కడే మృతిచెందారు. డ్రైవర్ అజాబ్ సింగ్ ను ఆస్పత్రిని తీసుకెళ్తుండగా అతను ప్రాణాలు కోల్పోయాడు. కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడ్డారు. మృతదేహాలను పోస్టుమార్టమ్‌కు పంపినట్లు ఎస్పీ అభిషేక్ తెలిపారు.

హైదరాబాదీల చైతన్యానికి శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా : కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 16:అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు చూపించిన చైతన్యానికి శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. 24 నియోజకవర్గాల్లో ఒక్క సీటు ఇతర పార్టీలకు ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీని గెలిపించడం గొప్ప విషయమని కేటీఆర్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.

ఇవాళ హైదరాబాద్ ప్రజల చైతన్యానికి శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నా. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో కొందరు మోసపోయారు. కానీ హైదరాబాద్ వాళ్లు మాత్రం మోసపోలేదు. కాంగ్రెసోళ్ల మాటలు, వ్యవహారం తెలుసు కాబట్టి.. 24 నియోజకవర్గాల్లో మీ చైతన్యాన్ని చూపించారు. రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పశ్చాత్తప పడే రోజు వస్తది. రాజకీయాల్లో హత్యలు ఉండవు.. ఆత్మహత్యలు మాత్రమే ఉంటాయి. మీరు గెలిపించిన ఎమ్మెల్యే రాజకీయంగా ఆత్మహత్య చేసుకున్నాడు తప్ప మీరు తప్పు చేయలేదు. మీరంతా పార్టీని వెన్నంటే ఉన్నారు. పార్టీలో ఇవాళ కార్తీక్ రెడ్డి పోరాట పటిమ ప్రదర్శిస్తున్నారు అని కేటీఆర్ పేర్కొన్నారు.

మీ అందరితో ప్రార్థన ఒక్కటే.. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు సేవ చేసే భాగ్యం కలుగుతుంది. కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల తరపున కొట్లాడి ప్రజల గుండెల్లో శాశ్వతంగా స్థానం సంపాదించుకునే అరుదైన అవకాశం ఉంటుంది. ఆ అవకాశం కార్తీక్ రెడ్డికి వచ్చింది. ఎంత గట్టిగా ప్రజల్లోకి పోతే.. అంత మేలు జరుగుతుంది. కార్తీక్ రెడ్డి.. మూసీ ప్రాజెక్టు వల్ల ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. దాదాపు ఐదారు వందల కుటుంబాలను కలిశాం. హిందూ ముస్లిం అనే తేడా లేకుండా.. మాకు ఎవరు మేలు చేస్తారో ఎవరు చేయరో అర్థం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏండ్ల నుంచి ఇండ్లు కట్టుకున్నాం.. ఇప్పుడేమో కబ్జాదారులు అని అంటున్నారు. అన్ని ట్యాక్స్‌లు కడుతున్నాం. కట్టంగా కూడా ఇవాళ దొంగలు, ఆక్రమణదారులు అని బద్నాం చేస్తున్నారని వారు వాపోయారు. బంగారం లాంటి భూమిని విడిచిపెట్టి పోవాలని కాంగ్రెసోళ్లు బెదిరిస్తున్నారు. కోట్ల ఆస్తి మా పిల్లలకు ఉండిపోతది అనుకుంటే.. ఈ దుర్మార్గుడు ఇట్లా చేస్తాడని ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారని కేటీఆర్ తెలిపారు.

నైజీరియా, బ్రెజిల్ మరియు గయానాలలో తన ఐదు రోజుల పర్యటనకు ముందు ప్రధానమంత్రి నిష్క్రమణ

న్యూఢిల్లీ, నవంబర్ 16: H.E ఆహ్వానం మేరకు అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు, పశ్చిమ ఆఫ్రికా ప్రాంతంలో మా సన్నిహిత భాగస్వామి అయిన నైజీరియాకు ఇది నా మొదటి పర్యటన. నా సందర్శన ప్రజాస్వామ్యం మరియు బహువచనంపై భాగస్వామ్య నమ్మకంపై ఆధారపడిన మా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి ఒక అవకాశంగా ఉంటుంది. హిందీలో నాకు ఆత్మీయ స్వాగత సందేశాలు పంపిన నైజీరియాలోని భారతీయ కమ్యూనిటీ మరియు స్నేహితులను కలవాలని కూడా నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.

బ్రెజిల్‌లో, నేను 19వ ఉ–20 సమ్మిట్‌కు ట్రోకా సభ్యునిగా హాజరవుతాను. గత సంవత్సరం, భారతదేశం యొక్క విజయవంతమైన ప్రెసిడెన్సీ జి–20ని పీపుల్స్ జి–20కి ఎలివేట్ చేసింది మరియు గ్లోబల్ సౌత్ యొక్క ప్రాధాన్యతలను దాని ఎజెండాలో ప్రధాన స్రవంతిలోకి తీసుకుంది.

ఈ సంవత్సరం, బ్రెజిల్ భారతదేశ వారసత్వాన్ని నిర్మించింది. "ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒక భవిష్యత్తు'' అనే మా దృష్టికి అనుగుణంగా అర్థవంతమైన చర్చల కోసం నేను ఎదురుచూస్తున్నాను. అనేక ఇతర నాయకులతో ద్వైపాక్షిక సహకారాన్ని మరింతగా పెంచుకోవడంపై అభిప్రాయాలను మార్పిడి చేసుకోవడానికి కూడా నేను అవకాశాన్ని ఉపయోగించుకుంటాను.

H.E ఆహ్వానం మేరకు నా గయానా పర్యటన. ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ, 50 ఏళ్ల తర్వాత ఒక భారత ప్రధాని యొక్క మొట్టమొదటి పర్యటన. భాగస్వామ్య వారసత్వం, సంస్కృతి మరియు విలువలపై ఆధారపడిన మా ప్రత్యేక సంబంధానికి వ్యూహాత్మక దిశానిర్దేశం చేయడంపై మేము అభిప్రాయాలను మార్పిడి చేస్తాము. నేను 185 సంవత్సరాల క్రితం వలస వచ్చిన భారతీయ ప్రవాసులలో ఒకరికి నా నివాళులర్పిస్తాను మరియు వారి పార్లమెంటులో నేను ప్రసంగిస్తున్నప్పుడు తోటి ప్రజాస్వామ్యాన్ని నిమగ్నం చేస్తాను.

ఈ సందర్శన సమయంలో, నేను కూడా 2వ భారతదేశం–సమ్మిట్‌లో కరేబియన్ భాగస్వామ్య దేశాల నాయకులతో కలుస్తాను. మేము మందపాటి మరియు సన్నగా కలిసి నిలబడ్డాము. సమ్మిట్ చారిత్రక నిబంధనలను పునరుద్ధరించుకోవడానికి మరియు కొత్త డొమైన్‌లలోకి మా సహకారాన్ని విస్తరించడానికి మాకు సహాయం చేస్తుంది.

ఏపిలో వాట్సాప్ గవర్నెన్స్ ! సరికొత్త విధానం తెస్తున్నాం: చంద్రబాబు

–ప్రతి వ్యక్తికి మరింత మెరుగైన సేవలు
–ఈ యుగంలో సమాచారమే పెద్ద నిధి
–స్మార్ ఫోన్ ఉంటే చాలు.. ఎక్కడున్నా విధులు నిర్వహించవచ్చు
–ఫెర్టిలిటీ రేటు పెరగాల్సిందే
–అలా కాకుంటే ఇబ్బంది పడేది మనమే
–ప్రమాదాన్ని ముందే గుర్తించి మేల్కొవాలి
–యువత ఎంత ఉంటే అంత సంపద ఉన్నట్టే
–లీడర్ షిప్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు

న్యూఢిల్లీ, నవంబర్ 16ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ విధానాన్ని తీసుకొస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలోనే ఇది తొలిసారిగా అమలు చేస్తున్నాం అన్నారు. తద్వారా ప్రజా సేవలను చివరి వ్యక్తి వరకు అందించాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఢిల్లీలో ఓ మీడియా సంస్థ నిర్వహించిన లీడర్ షిప్ సమ్మిట్‌లో శనివారం చంద్రబాబు పాల్గొన్నారు ఈ సందర్భంగా పలు విషయాలను షేర్ చేసుకున్నారు. లీడర్‌షిప్ సదస్సులో ప్రసంగిస్తూ.. ఈ యుగంలో సమాచారమే ఓ పెద్ద నిధి అని చంద్రబాబు స్పష్టం చేశారు.

టెలీకామ్ రంగంలో డీరెగ్యులేషన్ వల్ల పురోగతి ఉంటుందని రిపోర్ట్ ఇచ్చామని, దాన్ని అమలు చేయడంతో టెలీకాం రంగం వృద్ధి చెందిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్నాలజీని ఉపయోగించి అన్ని రంగాల్లో పరిష్కారాలు వెతకొచ్చని తెలిపారు. ఒక స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఏ మూలన ఉన్నా మన పనులు చేసుకుంటూ పోవచ్చని చంద్రబాబు వెల్లడించారు. సోషల్ మీడియాలో వేధించే సైకోలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిపై జాతీయ స్థాయిలోనే చట్టం తీసుకురావల్సిన అంశాన్ని ప్రస్తావించారు.

దక్షిణాది జనాభా అంశంపై చంద్రబాబు మాట్లాడుతూ.. గతంలో తాను బ్రేక్ సైలెన్స్ టాక్ ఎబౌంట్ ఎయిడ్స్ అనే నినాదాన్ని ఇచ్చానని గుర్తు చేస్తూ.. ఇప్పుడు బ్రేక్ సైలెన్స్ టాక్ ఎబౌట్ పాపులేషన్ మేనేజ్మెంట్ అని పిలుపునిస్తున్నాని అన్నారు. ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారన్నారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైందని వివరించారు. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోందని.. సాధారణంగా ఇది 2.1 కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదన్నారు. ప్రస్తుతం బోర్డర్ లైన్‌లో జననాల రేటు ఉందన్నారు. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మొదలవుతుందన్నారు.

దేశంలో 145 కోట్ల జనాభా ఉందని చంద్రబాబు అన్నారు. పాపులేషన్ మేనేజ్మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరని ధీమావ్యక్తం చేశారు. మనం సరిగా ప్లాన్ చేస్తే 30–40 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పనులు చేస్తారని, దేశానికి ఆదాయం తీసుకొస్తారని అన్నారు. బ్రిటీష్ వాళు ఎలాగైతే భారత్‌కు వచ్చి పరిపాలించారో, మనం కూడా అలాగే ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలవచ్చని తన మనసులోని మాటను చెప్పుకొచ్చారు. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టానని.. ఇప్పుడు ఆ నిబంధన తొలగించానన్నారు. కనీసం ఇద్దరు పిల్లలుంటే తప్ప పోటీకి అర్హత లేదని ఇప్పుడు నిబంధన పెట్టాలి.. అంటూ నవ్వుతూ చెప్పారు.

ఆత్మీయం
43 Years
2023
ఎక్స్‌రే అవార్డుల బహూకరణ
17 నవంబర్ ఆదివారం 2024 ఉ॥ 10:00 గం॥లకు
2023 ఎక్స్‌రే ప్రధాన అవార్డు గ్రహీత
ఉత్తమ కవితా అవార్డు గ్రహీతలు
కోరాడ అప్పలరాజు
అనకాపల్లి
చాక్కర తాతారావు
విశాఖపట్నం
ఎస్. లహరి
హైదరాబాద

గిరిజన సంఘం మన దేశానికి గర్వకారణం: ఉపరాష్ట్రపతి

న్యూఢిల్లీ, నవంబర్ 16గిరిజన సమాజం దేశానికే గర్వకారణమని భారత ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధన్‌కర్ అన్నారు. జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో గిరిజన సంస్కృతిని గౌరవించాలి" అని ఉపరాష్ట్రపతి అన్నారు. "నేను ఎక్కడికి వెళ్లినా, నేను గిరిజనుల జీవనశైలి, వారి సంస్కృతి, వారి సంగీతం, వారి గిరిజన లక్షణాలు, వారి ప్రతిభ, అది క్రీడలలో అయినా లేదా మరేదైనా సరే" అని ఆయన అన్నారు.

భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఉదయపూర్‌లోని కోట్రాలోని వనవాసి కళ్యాణ్ ఆశ్రమ విద్యాలయ ప్రాంగన్‌లో జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఉపరాష్ట్రపతి సాంస్కృతిక సమగ్రతకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. గిరిజన వర్గాల విశ్వాసాలను ప్రలోభపెట్టి మార్చేందుకు కుట్రపూరిత ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. నేను దానిని ద్వేషపూరిత ప్రయత్నంగా భావిస్తున్నాను. మృదువుగా మాట్లాడడం, శ్రేయోభిలాషులుగా నటింపజేయడం, ప్రలోభపెట్టడం, ప్రలోభపెట్టడం ద్వారా మన విశ్వాసాన్ని మార్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన సాంస్కృతిక వారసత్వమే మన పునాది. పునాది కదిలితే ఏ భవనమూ సురక్షితం కాదు. దేశంలో ప్రణాళికాబద్ధంగా మరియు కుట్రపూరితంగా నిర్వహించబడుతున్నట్లు నేను చూస్తున్న ఎర మరియు ఆకర్షించే ప్రక్రియను నియంత్రించాల్సిన అవసరం ఉంది.

ఉపరాష్ట్రపతి భగవాన్ బిర్సా ముండా చేసిన సేవలపై వెలుగునిస్తూ, "భగవాన్ బిర్సా ముండా జీ దేశ స్వాతంత్ర్యం కోసం, గిరిజనుల కోసం, నేల కోసం అనూహ్యమైన కృషి చేశారు. 'జల్, జంగిల్, జమీన్' (నీరు, అడవి, భూమి)-ఇవి కేవలం మాటలు కాదు, జీవన విధానం అని ఆయనే మాకు చెప్పారు. ఈ బోధనలు సుస్థిర జీవనం మరియు పర్యావరణం పట్ల గౌరవం యొక్క ప్రాముఖ్యతను ఎత్తి చూపుతాయని ఆయన నొక్కి చెప్పారు.

అవసరానికి మించి గింజ కూడా తీసుకోని గిరిజన సంఘం. గిరిజనులు పర్యావరణం అంటే ఏమిటి, స్వదేశీ జీవితం అంటే ఏమిటి, కుటుంబం అంటే ఏమిటి మరియు ఒక వ్యక్తి యొక్క కర్తవ్యం ఏమిటి.

శ్రీ ధంఖర్, "ద్రౌపది ముర్ము అధ్యక్షుడిగా ఉన్న స్థానం గిరిజనుల అహంకారానికి చిహ్నం." ఇది భారత ప్రజాస్వామ్యంలోని సమగ్రత మరియు వైవిధ్యానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

భారతదేశ అభివృద్ధి గురించి చర్చిస్తూ, శ్రీ ధంఖర్ ఇలా అన్నారు, "ఇప్పుడు భారతదేశం మారిపోయింది. ఆర్థికంగా ఎదుగుతోంది. అభివృద్ధి ధార ప్రవహిస్తోంది. ఈ 'అమృత్ కాల్'లో మనం దాని సారాన్ని గుర్తించాం కాబట్టి ప్రపంచం మనల్ని గుర్తిస్తోంది. మేము దానిని గౌరవించడం ప్రారంభించాము, అందుకే, ప్రధానమంత్రి దృష్టిలో, నవంబర్ 15ని ప్రతి సంవత్సరం బిర్సా ముండాజీ జన్మదినమైన జాతీయ ఆదివాసీ దినోత్సవంగా జరుపుకుంటారు. మీ అందరికీ నా పిలుపు ఏమిటంటే, ప్రతిజ్ఞ చేసి, ఈ మహనీయుడిని అర్థం చేసుకోండి, అతని పనులను ఆదర్శంగా తీసుకోండి మరియు ఎల్లప్పుడూ జాతీయవాదానికి ప్రాధాన్యత ఇవ్వండి.

యువత విద్యపై దృష్టి సారించాలని ఉపరాష్ట్రపతి కోరారు. మీ ముందు పరిమితి లేదు. నేడు భారతదేశం మారుతోంది. భారతదేశంలో సరైన వ్యక్తులు గుర్తింపు పొందుతున్నారు. ఈరోజు మనం స్వాతంత్ర్యమనే నిజమైన అమృతాన్ని చూస్తున్నాము మరియు ఉపయోగిస్తున్నాము. అంతేకాకుండా, ద్రౌపది జీ రాష్ట్రపతి, రైతు కుమారుడు ఉపరాష్ట్రపతి, మరియు ఇతర వెనుకబడిన తరగతికి చెందిన గౌరవనీయులైన నరేంద్ర మోదీ జీ ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గంలో అలాంటి సమతుల్యతను కొనసాగించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో, మీ అభివృద్ధికి వనరుల కొరత లేదని నేను మీకు చెప్పాలనుకుంటున్నాను. ఇలాంటి సమయాల్లో మన అబ్బాయిలు, అమ్మాయిలు తమ ప్రతిభను సద్వినియోగం చేసుకుని విజ్ఞానాన్ని పొందాలి. మీ వల్ల భారతదేశం మారుతుంది. నేడు, భారతదేశం ప్రపంచంలో ఐదవ-అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది; ఇది ఒకప్పుడు బలహీనమైన ఐదుగురిలో ఒకటిగా ఉండేది. రెండేళ్లలో భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించనుంది.

రాజస్థాన్ ప్రభుత్వ గిరిజన ప్రాంతీయ అభివృద్ధి మంత్రి శ్రీ బాబులాల్ ఖరాడి, రాజస్థాన్ ప్రభుత్వ రెవెన్యూ ఎ వలసరాజ్యాల శాఖ గౌరవ మంత్రి శ్రీ హేమంత్ మీనా, వనవాసి కళ్యాణ్ పరిషత్ జాతీయ అధ్యక్షుడు శ్రీ సత్యేందర్ సింగ్ ఖార్వార్, శ్రీ భగవాన్ సహాయ్, నేషనల్ కో - ఆర్డినైజింగ్ సెక్రటరీ, వనవాసి కళ్యాణ్ ఆశ్రమం, శ్రీ థావర్‌చంద్ దామోర్, మాజీ ఎస్పీ మరియు గిరిజన విశ్వవిద్యాలయం మాజీ ఛాన్సలర్, మరియు ఇతర ప్రముఖులు కూడా ఈ సందర్భంగా పాల్గొన్నారు.

ఈ శతాబ్దం భారత శతాబ్ది అవుతుంది: ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, నవంబర్ 16ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న్యూ ఢిల్లీలో హిందుస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్ 2024లో ప్రసంగించారు. సభలో ప్రసంగించిన ప్రధాన మంత్రి, హిందుస్తాన్ టైమ్స్‌ను 100 సంవత్సరాల క్రితమే మహాత్మా గాంధీ ప్రారంభించారని, హిందూస్తాన్ టైమ్స్ (ఊ) 100 సంవత్సరాల చారిత్రాత్మక పయటనకు, ఆవిర్భావం నుండి దానితో అనుబంధం ఉన్న ప్రజలందరికీ అభినందనలు తెలిపారు. వారి భవిష్యత్ ప్రయత్నాలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. వేదిక వద్ద ఉన్న హెచ్‌టి ఎగ్జిబిషన్‌ను సందర్శించిన శ్రీ మోదీ, ఇది మరింత అనుభవమని, ప్రతినిధులందరూ దీనిని సందర్శించాలని కోరారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మరియు రాజ్యాంగం అమలు చేయబడిన రోజుల్లో పాత వార్తాపత్రికలను తాను చూశానని ఆయన అన్నారు. మార్టిన్ లూథర్ కింగ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ, అటల్ బిహారీ వాజ్‌పేయి, డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ వంటి ఎందరో ప్రముఖులు హెచ్‌టి కోసం వ్యాసాలు రాశారని శ్రీ మోదీ అంగీకరించారు. స్వాతంత్ర్య పోరాటంతో పాటు కాలినడకన సాగిన సుదీర్ఘ ప్రయాణం అని ఆయన అన్నారు

స్వాతంత్ర్యానంతర కాలంలో ఆశలతో ముందుకు సాగడం అసాధారణమైనది మరియు అద్భుతమైనది. అక్టోబరు 1947లో ప్రతి ఇతర పౌరుడిలాగే కాశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయడం గురించిన వార్తలను చదవడం తనకు కూడా అదే ఉత్సాహాన్ని కలిగించిందని ప్రధాన మంత్రి అన్నారు. అయితే, ఏడు దశాబ్దాలుగా కాశ్మీర్‌ను హింసాత్మకంగా ఎలా కూరుకుపోయిందో అనిశ్చితి ఆ క్షణంలో తాను గ్రహించానని అన్నారు. . ఈ రోజుల్లో ఏడఐ లో జరిగిన ఎన్నికలలో రికార్డు స్థాయిలో ఓటింగ్ జరిగినట్లు వార్తా పత్రికలలో ప్రచురించబడటం సంతోషదాయకమని శ్రీ మోదీ అన్నారు. తనకు మరో వార్తాపత్రిక ప్రింట్ చాలా ప్రత్యేకంగా ఉందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు, అందులో ఒకవైపు అస్సాంను కల్లోలిత ప్రాంతంగా ప్రకటించడం గురించి వార్తలు ఉండగా, మరోవైపు అటల్ జీ భారతీయ జనతా పార్టీకి పునాది వేసినట్లు వార్తలు ఉన్నాయి. అసోంలో శాశ్వత శాంతి నెలకొల్పడంలో భాజపా నేడు పెద్ద పాత్ర పోషిస్తుండడం చాలా సంతోషకరమైన యాదృచ్ఛికమని ఆయన అన్నారు.

నిన్న జరిగిన 1వ బోడోలాండ్ మొహ్పత్సోవ్‌లో తాను పాల్గొన్న విషయాన్ని గుర్తు చేసుకుంటూ, ఆ ఈవెంట్‌కు సంబంధించిన పేలవమైన మీడియా కవరేజీని చూసి తాను ఆశ్చర్యపోయానని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. 5 దశాబ్దాల తర్వాత యువత, ప్రజలు హింసను విడిచిపెట్టి ఢిల్లీలో సాంస్కృతిక కార్యక్రమాన్ని జరుపుకోవడం గొప్ప విజయమని ఆయన అన్నారు. 2020 బోడో శాంతి ఒప్పందం తర్వాత ప్రజల జీవితాలు మారిపోయాయని ఆయన అన్నారు. హెచ్‌టి సమ్మిట్ ఎగ్జిబిషన్‌లో భాగంగా, శ్రీ మోదీ ముంబైలో 26/11 ఉగ్రదాడుల చిత్రాలను చూశారు మరియు పొరుగు దేశాలు స్పాన్సర్ చేసిన ఉగ్రవాదం కారణంగా ప్రజలు తమ సొంత ఇళ్లు మరియు నగరాల్లో అసురక్షితంగా భావించే సమయం ఉందని అన్నారు. అయితే, ఇప్పుడు కాలం మారిందని, ఉగ్రవాదులు తమ ఇళ్లలో సురక్షితంగా లేరని ఆయన అన్నారు.

హిందూస్థాన్ టైమ్స్ తన 100 సంవత్సరాలలో 25 సంవత్సరాల బానిసత్వాన్ని మరియు 75 సంవత్సరాల స్వాతంత్ర్యంతో పాటు భారతదేశం యొక్క విధిని తయారు చేసిందని, భారతదేశానికి దిశానిర్దేశం చేసి, భారతదేశంలోని సామాన్య మానవుడి సామర్థ్యం మరియు జ్ఞానంతో పాటు భారతదేశానికి దిశానిర్దేశం చేసిందని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. భారతదేశంలోని సాధారణ పౌరుడి ఈ సామర్థ్యాన్ని గుర్తించడంలో నిపుణులు తరచుగా తప్పులు చేశారని ఆయన అన్నారు. చరిత్రను స్పృశిస్తూ, శ్రీ మోదీ మాట్లాడుతూ, బ్రిటీష్ వారు భారతదేశాన్ని విడిచిపెట్టినప్పుడు, దేశం విచ్ఛిన్నమవుతుందని మరియు విచ్ఛిన్నమవుతుందని చెప్పారని మరియు ఎమర్జెన్సీ విధించినప్పుడు, కొంతమంది వ్యక్తులు మరియు సంస్థలు ఆశ్రయం పొందినప్పుడు ఇప్పుడు ఎమర్జెన్సీ ఎప్పటికీ ఉంటుందని భావించారని అన్నారు. ఎమర్జెన్సీ విధించిన వారితో. ఆ సమయంలో కూడా, భారత పౌరులు లేచి నిలబడి ఎమర్జెన్సీని నిర్మూలించారని శ్రీ మోదీ అన్నారు. సామాన్యుల బలాన్ని మరింత వివరిస్తూ, కోవిడ్ మహమ్మారిపై బలమైన పోరాటంలో సామాన్య పౌరుల స్ఫూర్తిని శ్రీ మోదీ కొనియాడారు.

గతాన్ని స్పృశిస్తూ, 1990వ దశకంలో భారతదేశం 10 సంవత్సరాల వ్యవధిలో 5 ఎన్నికలను చూసింది, దేశంలో అస్థిరతకు స్పష్టమైన సమయం ఉందని ప్రధాని అన్నారు. వార్తాపత్రికలలో వ్రాస్తున్న నిపుణులు అదే విధంగా కొనసాగుతుందని అంచనా వేయగా, భారత పౌరులు వాటిని తప్పు అని మరోసారి నిరూపించారని ఆయన అన్నారు. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా అనిశ్చితి మరియు అస్థిరత గురించి చర్చ జరుగుతోందని, ప్రపంచంలోని అనేక దేశాలు కొత్త వ్యవస్థలు అధికారంలోకి రావడాన్ని చూస్తున్నాయని, అయితే భారతదేశంలో ప్రజలు మూడవసారి అదే ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని శ్రీ మోదీ అన్నారు.

గతంలోని విధానాల గురించి మాట్లాడుతూ, 'మంచి ఆర్థికశాస్త్రం చెడ్డ రాజకీయం' అనే పదబంధాన్ని నిపుణులు ప్రచారం చేస్తున్నారని మరియు ప్రభుత్వాలు మద్దతు ఇస్తున్నాయని శ్రీ మోదీ అన్నారు. ఇది గత ప్రభుత్వాలకు చెడు పాలన మరియు అసమర్థతను కప్పిపుచ్చడానికి ఒక సాధనంగా మారిందని ఆయన అన్నారు. ఇది దేశంలో అసమతుల్య అభివృద్ధికి దారితీసిందని, ఇది ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసిందని ఆయన అన్నారు. ప్రజల పురోగతి, ప్రజల ప్రగతి, ప్రజలకు ప్రగతి అనే మంత్రాన్ని అందించడం ద్వారా తన ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని తిరిగి పొందిందని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. కొత్త మరియు అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యం అని, భారతదేశ ప్రజలు తమ నమ్మకానికి మూలధనాన్ని తమకు అప్పగించారని ఆయన అన్నారు. సోషల్ మీడియా యుగంలో తప్పుడు సమాచారం, తప్పుడు సమాచారం ఉన్నప్పటికీ, భారత పౌరులకు మనపై, మన ప్రభుత్వంపై విశ్వాసం ఉందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

ప్రజల విశ్వాసం పెరిగినప్పుడు, వారి విశ్వాసం పెరుగుతుందని, ఇది దేశ అభివృద్ధిపై భిన్నమైన ప్రభావాన్ని చూపుతుందని శ్రీ మోదీ హైలైట్ చేశారు. రిస్క్ తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, మన పూర్వీకులు రిస్క్ తీసుకున్నారని, ఇది విదేశాలలో భారతీయ వస్తువులు మరియు సేవలను ప్రోత్సహించడానికి మరియు భారతదేశాన్ని వాణిజ్యం మరియు సంస్కృతికి హాట్‌స్పాట్‌గా మార్చడానికి మాకు సహాయపడిందని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. అయితే, స్వాతంత్ర్యానంతర కాలంలో గత ప్రభుత్వాల వల్ల రిస్క్ తీసుకునే సంస్కృతి లేకుండా పోయిందని ఆయన అన్నారు.

ఆపరేషన్ రోప్‌కు సహకరించండి

-ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారితోనే ఆక్రమణలు

హైదరాబాద్, నవంబర్ 16: హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఆపరేషన్ రోప్‌ను పక్కాగా నిర్వహించాలని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ట్రాఫిక్ పోలీసులకు తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. ప్రధానంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన చిరు వ్యాపారులు వివిధ వస్తువులను అమ్ముకొని జీవించేందుకు సైకిల్ ట్రాక్‌లు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుంటున్నారని, ఇలాంటి సందర్భాల్లో పేదరికం, జీవనోపాధి తదితర అంశాలను తీసుకురావొద్దని సీపీ సూచించారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం వంటివి ఒక మాఫియా లాంటి చర్య అన్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే ట్రాఫిక్‌కు మరింత ఇబ్బంది కలుగుతుందన్నారు. ప్రతిరోజు క్రేన్ల సాయంతో ట్రాఫిక్ క్లియరెన్స్ చేయాల్సిన అవసరముందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని, ఈ పని చేస్తున్నప్పుడు అధికారులు విపరీతమైన ఒత్తిడిని ఎదుర్కొంటారని సీపీ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఆక్రమణల తొలగింపు, రోప్ అమలులో ట్రాఫిక్ సిబ్బందికి ప్రతిఒక్కరూ సహకరించాలని సీపీ కోరారు.

హైదరాబాద్‌లో ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు చేపట్టిన ఆపరేషన్ రోప్ (రిమూవబుల్ అబ్‌స్ట్రాక్టివ్ పార్కింగ్ ఎన్‌క్రోచ్‌మెంట్స్)ను పటిష్టంగా అమలు చేస్తే రోడ్లపై వాహనాలు సాఫీగా వెళ్లే అవకాశవుంటుంది. పోలీస్‌స్టేషన్ల వారీగా రోప్ అమలు చేసేందుకు ఎస్‌హెచ్‌ఓల యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుంటున్నారు. ఇంకా యాక్షన్ ప్లాన్ చేసుకోని వారు ఉంటే వెంటనే తయారు చేసుకోవాలని ఉన్నతాధికారులు సూచిస్తున్నారు. ఆయా ఠాణాల పరిధిలో ఎక్కడ ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉంటుంది.. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలకు కారణాలను విశ్లేషిస్తున్నారు. ఆయా ట్రాఫిక్ ఠాణాల పరిధిలో ఉన్న సమస్యలను జీహెచ్ఎంసీ, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ తదితర విభాగాల అధికారులతోనూ సమన్వయం చేసుకోవాల్సిన అవసరముంటుంది. నగరంలో ట్రాఫిక్ వ్యవస్థ రోజురోజుకు గాడి తప్పుతుంది. ఆపరేషన్ రోప్‌తో సాఫీగా ట్రాఫిక్ సాగే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని నగరవాసులు కోరుతున్నారు.

తెలంగాణలో కాంగ్రెస్‌కు రక్షణ కవచంగా మారిన బీజేపీ : కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 16:తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీజేపీ రక్షణ కవచంగా పనిచేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి బండి సంజయ్ సహాయక మంత్రిగా మారాడని కేటీ ఆర్ ధ్వజమెత్తారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు.

మేము రేవంత్ రెడ్డిని తిడితే బండి సంజయ్, రఘునందన్ రావు, విశ్వేశ్వర్ రెడ్డి, ధర్మపురి అర్వింద్ తట్టుకోలేకపోతున్నారు. వాళ్ళకు రోషం వస్తోంది. అసలు ఆ ఎంపీలు బీజేపీలో ఉన్నారా.. కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా రేవంత్ కూడా బీజేపీలో ఉన్నారా కాంగ్రెస్‌లో ఉన్నాడా అర్థం కాని పరిస్థితి ఏర్పడిందని కేటీఆర్ తెలిపారు.త్రిపుల్ ఆర్ సినిమా కన్నా ఆరఆర్ ట్యాక్స్‌లు ఎక్కువ అయ్యాయంటూ ప్రధాని మోడీయే అన్నాడు. కానీ రేవంత్ రెడ్డిపై ఎందుకు చర్యలు లేవు. మణికొండలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను పంచుకున్నారు. మణికొండ, మక్తల్, భువనగరిలో కలిసి కాపురం చేస్తున్నది ఎవరు.. మళ్లీ వాళ్లే సిగ్గు లేకుండా మాట్లాడతారు. బీజేపీ, బిఆర్ఎస్‌లు పదవులు పంచుకున్నట్లు ఒక్క సంఘటనైనా చూపించగలరా? అని కేటీఆర్ ప్రశ్నించారు.

విద్యుత్ తీగలు తగిలి వ్యాన్ బూడిద

ఆదిలాబాద్, నవంబర్ 16:మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కామనపల్లి సమీపాన ఉన్న గుడివాడ వద్ద కడెం కాలువ కెనాల్ పై విద్యుత్ తీగలు తగిలి గడ్డివాములతో వెళుతున్న వ్యాన్ బూడిదైంది. .మండలంలోని పొనకల్ కు చెందిన దుర్గం రవి వాహనం మార్గంలో వెళుతుండా 11 కె.వి విద్యుత్ వైర్లు తగిలి నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించడంతో ఆ మొత్తం గడ్డి కట్టలు, ఐచర్ వ్యాను మంటల్లో పూర్తిగా తగులబడింది.

స్థానిక అగ్నిమాపక అధికారులకు తెలియజేసినప్పటికీ ఆ ప్రాంతానికి అగ్నిమాపక శకటం వెళ్లడానికి వీలుకాకపోవడంతో ఆ మంటల్లో ఐచర్ వ్యాను,గడ్డి కట్టలు కాలిపోయాయి. తనకు నష్ట పరిహారం ఇప్పించాలని ఆ వ్యాను యజమాని రవి కోరారు.ఈ విషయమై అగ్నిమాపక అధికారి శ్రీనివాస్ ను సంప్రదించగా రవి వ్యానుకు పంచనామ చేశామన్నారు.

వర్క్‌షాప్ ప్రజా ఫిర్యాదులను సమర్థవంతంగా పరిష్కరించేందుకు రోడ్‌మ్యాప్

న్యూఢిల్లీ, నవంబర్ 16ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రజల ఫిర్యాదులను సమర్థవంతంగా, సమయోచితంగా మరియు అర్థవంతంగా పరిష్కరించడం కోసం మరియు అన్ని మంత్రిత్వ శాఖలు/విభాగాలు వారి ఫిర్యాదుల పరిష్కార పరిస్థితులను, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ అండ్ పబ్లిక్ గ్రీవెన్స్ డిపార్ట్‌మెంట్ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్ట్‌మెంట్) సమర్థవంతంగా, సమయోచితంగా మరియు అర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రధాన మంత్రి గారి దృక్కోణానికి అనుగుణంగా 18 నవంబర్ 2024న హాల్ నెం. 6, విజ్ఞాన్ భవన్, న్యూఢిల్లీలో "ప్రజా ఫిర్యాదుల ప్రభావవంతమైన పరిష్కారం"పై జాతీయ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తుంది. గౌరవప్రదమైన ప్రధాన మంత్రి ఆదేశాలలో వివరించిన విధంగా, ప్రతిస్పందించే పాలనకు మరియు ప్రజా ఫిర్యాదు యంత్రాంగాలతో పౌరుల అనుభవాలను మెరుగుపరచడానికి ప్రభుత్వ నిబద్ధతను ఈ సంఘటన ప్రతిబింబిస్తుంది.

దైనందిన జీవితంలో క్రీడలను భాగం చేసుకోవాలి-కలెక్టర్ రాజీవ్ గాంధీ

నిజామాబాద్, నవంబర్ 16: ఆరోగ్యాల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు తమ దైనందిన జీవితంలో క్రీడలను భాగంగా మల్చుకోవాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. మానసిక ఒత్తిడిని దూరం చేస్తూ, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని, సహృద్భావ వాతావరణానికి బాటలు వేస్తాయని అన్నారు. నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ మాస్టర్స్ బాడ్మింటన్ టోర్నమెంట్-2024 క్రీడా పోటీలు ప్రారంభం అయ్యాయి.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనునిత్యం దైనందిన కార్యకలాపాలలో నిమగ్నమై ఉండే వివిధ వర్గాల వారికి మానసికోల్లాసానికి అందించేందుకు క్రీడలు ఉపకరిస్తాయని అన్నారు. ఈ దిశగా ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి బాడ్మింటన్ క్రీడా పోటీలను నిర్వహిస్తుండడం అభినందనీయమని నిర్వాహకులను ప్రశంసించారు.

నేటి తరం ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యతను ఇస్తూ క్రీడలు, వ్యాయామాలు, యోగా వంటి అభిరుచులను అలవర్చుకుంటున్నారని, ఇది ఆహ్వానించదగ్గ పరిణామమని అన్నారు. ఆఫీసర్స్ క్లబ్ లో సభ్యత్వం అంటేనే ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించబడుతుందని, దీని ప్రతిష్టను మరింతగా ఇనుమడింపజేసేలా వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆఫీసర్స్ క్లబ్ అభివృద్ధికి తనవంతు తోడ్పాటును అందిస్తానని అన్నారు.

క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందన రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, ఆఫీసర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్ అన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోం దన్నారు. ఇందులో భాగం గానే ముఖ్యమంత్రి ఎ.రేవం త్ రెడ్డి స్పోర్ట్స్ యూనివ ర్సిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కాగా, నిజామాబాద్ ఆఫీసర్స్ క్లబ్ కు స్విమ్మింగ్ పూల్ మంజూరు చేయించేందుకు జిల్లా యంత్రాంగం తరపున ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ను కోరగా, జిల్లా పాలనాధికారి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, జిల్లా టీజీవోల సంఘం అధ్యక్షుడు అలుక కిషన్, ఆఫీసర్స్ క్లబ్ ప్రతినిధులు వెంకటరమణ, గంగాకిషన్, భక్తవత్సలం, రాంకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.

భారత నౌకాదళం కోసం యునికార్న్ మాస్ట్‌ల సహ-అభివృద్ధి కోసం జపాన్ ప్రభుత్వంతో సంతకం చేసిన మెమోరాండమ్

న్యూఢిల్లీ, నవంబర్ 1615 నవంబర్ 24న టోక్యోలోని భారత రాయబార కార్యాలయంలో భారత ప్రభుత్వం మరియు జపాన్ ప్రభుత్వం మధ్య భారత నౌకాదళానికి చెందిన నౌకల్లో అమర్చడం కోసం UNICORN మాస్ట్ సహ-అభివృద్ధి కోసం ఒక మెమోరాండం ఆఫ్ ఇంప్లిమెంటేషన్ సంతకం చేయబడింది.

జపాన్‌లోని భారత రాయబారి ఊ.ఇ. మధ్య ఓఎ సంతకం చేయబడింది మరియు మార్పిడి చేయబడింది. టోక్యోలో జరిగిన కార్యక్రమంలో జపాన్ ఓనీఆ ఆధ్వర్యంలోని అక్విజిషన్ టెక్నాలజీ అండ్ లాజిస్టిక్స్ ఏజెన్సీ కమిషనర్ శ్రీ సిబి జార్జ్ మరియు ఓతీ. ఇషికావా తకేషి.

యూనిఫైడ్ కాంప్లెక్స్ రేడియో యాంటెన్నా అనేది నావల్ ప్లాట్‌ఫార మ్‌ల యొక్క స్టీల్త్ లక్షణాలను మెరుగుపరచడంలో సహాయపడే ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ సిస్టమ్‌లతో కూడిన మాస్ట్.

జపనీస్ సహకారంతో భారత దేశంలో భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ సహ-అభివృద్ధి చేయనున్న ఈ అధునాతన వ్యవస్థల ప్రేరణను భారత నౌకాదళం కొనసాగిస్తోంది.

మెడికల్ కాలేజీలో ఘోర అగ్నిప్రమాదం..

10మంది చిన్నారులు మృతి

అక్నో నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్) ఉత్తరప్రదేశ్, జిల్లాలోని మెడికల్ కాలేజీలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. చిన్న పిల్లల వార్డులో మంటలు చెలరేగడంతో దాదాపు 10 మంది పిల్లలు మరణించినట్లు అధికారులు వెల్లడించారు. రమో16 మంది తీవ్రంగా గాయపడినట్లు తెలిపారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిపమాక సిబ్బంది, నాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.ఔఎఅజ బయటి భాగంలో ఉన్న పిల్లలతో పాటు లోపలి భాగంలో ఉన్న కొంతమందిని రక్షించారు. గాయపడినవారిని చికిత్స కోసం మరో ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం రాత్రి జరిగిన ఈ విషాద ఘటనపై ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తీవ్రగ్రాంతి వ్యక్తం చేశారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణకు ఆదేశించింది. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేల ఆర్థిక సాయం ప్రకటించింది.శనివారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకున్న యూపీ డిప్యూటీ సీఎం బ్రజేష్ పాఠక్ మాట్లాడుతూ.. "ఘటనపై విచారణ జరుగుతోంది. 24 గంటల్లోగా విచారణ నివేదిక అందజేయాలని స్థానిక అధికార యంత్రాంగాన్ని ఆదేశించాం. ఈ ఘటనలో 10 మంది నవజాత శిశువులు మృతి చెందగా.. ఇందులో ఏడుగురు చిన్నారులను గుర్తించారు. ముగ్గురిని ఇంకా గుర్తించాల్సి ఉంది.. అవసరమైతే ఆటెం పరీక్ష నిర్వహిస్తారు. ప్రాథమిక విచారణలో ఆక్సిజన్ కాన్సంట్రేటర్ లోపల షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు కనిపిస్తోంది. ఈ ఘటనలో తప్పిపోయిన వారి కోసం హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేశాం. ఈ ఘటనపై నేను స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాను. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుంది" అని పేర్కొన్నారు. కాగా, మహారాణి లక్ష్మీబాయి మెడికల్ కాలేజీలోని నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసియు)లో శుక్రవారం రాత్రి 10.45 గంటల ప్రాంతంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగాయని జిల్లా మేజిస్ట్రేట్ (డిఎం) అవినాష్ కుమార్ తెలిపారు.

చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూత

హైదరాబాద్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్) ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, టీడీపీ మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కన్నుమూశారు దీనితో చంద్రబాబు నాయుడు ఇంట విషాదం నెలకొంది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన ఇవాళ (శనివారం) ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో ఆయన మృతదేహాన్ని స్వగ్రామానికి తరలిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు తన సోదరుడి మరణవార్త తెలియగానే పర్యటనను రద్దు చేసుకుని స్వగ్రామానికి బయలుదేరారు. ఆదివారం ఉదయం స్వగ్రామం నారావారిపల్లెలోనే రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.కాగా రామ్మూర్తి నాయుడు గతంలో 1994 నుంచి 1999 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎమ్మెల్యేగా పనిచేశారు. ఆయన చంద్రగిరి నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన 1999 అసెంబ్లీ ఎన్నికల్లో గల్లా అరుణ కుమారి చేతిలో ఓటమిపాలవడంతో రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అయితే ఆయన మొదటి నుంచి తిరుపతిలో ఎక్కువగా ఉండటంతో పార్టీలో పెద్దగా పాపులర్ కాలేకపోయారు.కాగా నారా రామ్మూర్తి నాయుడు కుమారుడే సినిమా నటుడు నారా రోహిత్. నారా రోహిత్ ఇప్పటికే హీరోగా పలు సినిమాల్లో నటించాడు. రామ్మూర్తి నాయుడు మరణవార్తతో స్థానిక టీడీపీ శ్రేణుల్లో విచారం నెలకొన్నది.

శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా కార్తీకపౌర్ణమి దీపోత్సవం

హనుమకొండ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); హనుమకొండ కేఎల్ఎన్ రెడ్డి కాలనీ శ్రీరామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో కార్తీకపౌర్ణమి దీపోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి, ఎన్నార్రై, బాసాని ఫౌండేషన్ ప్రతినిధి మరియు సేవా సమితి దివ్యత్వ ధర్మకర్త బాసాని వినయ్ భూషణ్ కార్తీక దీపాలు వెలిగించి దీపోత్సవం ప్రారంభించారు. గర్భస్థ శిశు దశనుండి గర్భిణీ స్త్రీలకు అవసరమైన చిట్కాలు, పౌష్టికాహారంపై ఆర్య జనని కార్యక్రమం, భావితరాలను తీర్చిదిద్దే శిక్షణలు, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, నారాయణ సేవ తదితర కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ వాల్యూల్యాబ్స్, బాసాని ఫౌండేషన్, కేఎన్ఆర్ కన్స్ట్రక్షన్స్, కుందూరు కరుణాకర్ రెడ్డి ల నుండి పెద్ద మొత్తాలలో విరాళాలు రావడం భగవత్ స్వరూపులైన రామకృష్ణుడి ఆశీస్సుల మహిమగా నమ్ముతున్నామన్నారు. బాసాని ఫౌండేషన్ ప్రతినిధి వినయ్ భూషణ్ సమితి చేపడుతున్న ప్రతి సేవా సంకల్పంలో తమ వంతు కంట్రిబ్యూషన్ కొనసాగుతుందని హామీనిచ్చారు. నేటి దీపోత్సవ కార్యక్రమంలో సేవా సమితి ధర్మకర్తలు పెద్ది రమేష్, మధుసూదన్ రెడ్డి, సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, కేవీరావు, సూర్య, సుమన్, చిదర అంజనీదేవి, గోరంటల స్వరూప, పడిదల అనిత, బోయినపల్లి పార్వతీ, మూల లక్ష్మి దేవి, రాధిక,శిల్ప, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 20 నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు పై తిరిగి విచారణ

హైదేర్తబాద్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కమిషన్ విచారణ ఈ నెల 20 నుంచి తిరిగి ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. విచారణలో భాగంగా జస్టిస్ పీసీ ఘోష్ రెండు వారాల పాటు హైదరాబాద్ లోనే ఉంటారు. ఈ నెల 20 నుంచి ఐఏఎస్‌లు, మాజీ ఐఏఎస్‌లకు క్రాస్ ఎగ్జామినేషన్ నిర్వహించనున్నారు. ఈ నెల 12 నుంచి క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియ చేపట్టాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిర్ణయించగా కమిషన్ గడువును ఈ నెల 13న పొడిగిస్తూ ప్రభుత్వం మెమోరాండం విడుదల చేసింది. జీవో కోసం 13 రోజులుగా ఎదురు చూస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. నీటి పారుదల శాఖ ఈఎన్సీలు, మాజీ ఈఎన్సీలు, చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఈల క్రాస్ ఎగ్జామినేషన్ ఇప్పటికే పూర్తయింది. ఐఏఎస్/మాజీ ఐఏఎస్‌లను విచారించిన అనంతరం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఇద్దరు మాజీ కీలక ప్రజా ప్రతినిధులను విచారణకు హాజరు కావాలని సమన్లు పంపనున్నారు.వారి విచారణకు అవసరమైన ఆధారాలను కమిషన్ ఇప్పటికే సేకరించింది. ఈ నెలాఖరులో కానీ, డిసెంబర్ మొదటి వారంలో కానీ వారిద్దరికీ సమన్లు పంపే అవకాశాలున్నాయి. కమిషన్ నివేదికను డిసెంబర్‌లో ఖరారు చేసి నెలాఖరు లోగా ప్రభుత్వానికి సమర్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నాటి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావుకు పీసీ ఘోష్ కమిషన్ సమన్లు పంపించనుందా? అనంతరం వీరిని విచారించనుందా? ప్రస్తుత పరిణామాలను పరిశీలిస్తే ఈ ప్రశ్నకు అవుననే సమాధానం వినిపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం అంశాలపై ఘోష్ కమిషన్ విచారణ ఈ నెల 20 నుంచి తిరిగి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఈ నెల 12 నుంచే విచారణ ప్రారంభం కావాల్సి ఉన్నా కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నుంచి జీవో రాలేదు. ఇటీవల కమిషన్ గడువును మరో రెండు నెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. డిసెంబర్ ఆఖరు వరకు కాళేశ్వరంపై నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం జీవోలో పేర్కొంది. అయితే ప్రభుత్వం జీవో జారీ చేయడంలో జాప్యం కారణంగా విచారణ రెండు వారాల పాటు ఆలస్యమైంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈఎన్‌సీలు, మాజీ ఈఎన్‌సీలు, ఎస్ఈలు, చీఫ్ ఇంజనీర్ల క్రాస్ ఎగ్జామినేషన్ ను ఇప్పటికే కమిషన్ పూర్తి చేసింది. ఇప్పుడు సుందిళ్ల, మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల నిర్మాణంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన మాజీ ప్రజాప్రతినిధులకు సమన్లు పంపాలని కమిషన్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ సమయంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన ఇద్దరు ప్రజాప్రతినిధులకు సమన్లు జారీ చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కీలక పాత్ర పోషించిన ఇద్దరు మాజీ కీలక ప్రజాప్రతినిధులను విచారణకు రావాలని సమన్లు పంపనుందని తెలుస్తోంది. అనంతరం వీరిని విచారించనుంది. వీరిని విచారించడానికి కావాల్సిన సాక్ష్యాధారాలను కమిషన్ ఇప్పటికే సేకరించినట్లు తెలుస్తోంది. డిసెంబర్ మొదటి వారంలో వీరిద్దరికి సమన్లు పంపే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. వీరి విచారణ తర్వాత డిసెంబర్ నెలాఖరులో ఫైనల్ రిపోర్టును ప్రభుత్వానికి సమర్పించాలని కమిషన్ భావిస్తున్నట్లు సమాచారం.కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అప్పటి సీఎం కేసీఆర్, హరీశ్ రావు కీలకంగా వ్యవహరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి టర్మ్ లో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రిగా ఉన్నారు. దీంతో ఆయన కాళేశ్వరం ప్రాజెక్ట్ డిజైన్, నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. అనేక సార్లు క్షేత్ర స్థాయికి వెళ్లి నిర్మాణాలను పరిశీలించారు. సెకండ్ టర్మ్‌లో ఆ శాఖను కేసీఆర్ తనవద్దే ఉంచుకున్నారు. కేసీఆర్, హరీశ్ రావు ఆదేశాల మేరకే తాము నడుచుకున్నామని ఇప్పటికే అధికారులు విచారణలో స్పష్టం చేశారు. అధికారులు చెప్పిన విషయాలు, కమిషన్ సేకరించిన వివరాల ఆధారంగా కేసీఆర్, హరీశ్ రావును కమిషన్ విచారించే అవకాశం ఉందని తెలుస్తోంది

లగచర్ల దాడి ఘటన కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం.. మరో 8 మంది అరెస్ట్

వికారాబాద్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్) : లగచర్ల దాడి ఘటన కేసులో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. ఈ ఘటనతో సంబంధమున్న మరో 8 మంది లగచర్ల గ్రామస్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని పరిగి పీఎస్‌కు తరలించిన విచారిస్తున్నారు .అనంతరం 8 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపరచనున్నారు పోలీసులు. ఇప్పటికే 17 మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన సంగతి తెలిసిందే.మరోవైపు, లగచర్ల ఘటనపై డీజీ మహేశ్ భగవత్ వివరాలు సేకరిస్తున్నారు. ఇందులో భాగంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను కలిసిన ఆయన.. ప్రజాభిప్రాయ సేకరణకు ముందు జరిగిన పరిణామాలను అడిగి తెలుసుకుంటున్నారు. కాగా, ఈ దాడి ఘటన అనంతరం పరారీలో ఉన్న వారి కోసం పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు.

వడ్డీరేట్లను పెంచిన ఎస్బీఐ

ముంబై, నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్): దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ రుణ గ్రహీతలకు షాకిచ్చింది. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్-బేస్డ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని ఐదు బేసిస్ పాయింట్లు పెంచింది.

ఎంపిక చేసిన కాలపరిమితి కలిగిన రుణాలపై మాత్రమే వడ్డీరేట్లను సవరించింది

.దీంట్లోభాగంగా ఏడాది కాలపరిమితితో తీసుకునే రుణాలపై వడ్డీరేటును 0.05 శాతం సవరించడంతో రేటు 9 శాతానికి చేరుకున్నది.

ఈ రేట్లు శుక్రవారం నుంచి అమలులోకి రానున్నట్లు పేర్కొంది. మూడు, ఆరేండ్ల కాలపరిమితితో తీసుకునే రుణాలపై వడ్డీరేటును ఐదు బేసిస్ పాయింట్లు సవరించిన బ్యాంక్.. నెల, రెండేండ్లు, మూడేండ్ల రుణాలపై వడ్డీని యథాతథంగా ఉంచింది. గత కొన్నిరోజుల్లో ఎంసీఎల్ఆర్‌ని రెండు సార్లు సవరించింది.

చదువులమ్మ తల్లికి 2500 ఆర్థిక సహాయం

– మానవత్వం చాటుకున్న వరంగల్ క్రాస్ రోడ్ చిన్నారులు

- మెడిసన్ సీటు సాయం కోసం ఎదురుచూస్తున్న చదువుల తల్లి గౌతమికి అండగా వరంగల్ క్రాస్ రోడ్ చిన్నారులు

ఖమ్మం, నవంబర్ 16 (నేటినిజం ప్రతినిధి) : మూడేళ్ల వయస్సులోనే తల్లిదండ్రులు మరణం...!! వృద్ధులైన తాత, నానమ్మలు చేరదీసినప్పటికీ తొలగని ఆర్థిక ఇబ్బందులు వెక్కిరించిన సమాజాన్ని ధీటుగా ఎదుర్కొంటూ మొక్కవోని దీక్షతో చదువుల్లోకి అడుగు పెట్టింది. డాక్టర్ కావాలనే ఒకే ఒక లక్ష్యంతో ముందుకు సాగింది..!! దీనికోసం కూలి పనులకు వెళ్ళింది. చదువుల కోసం నిద్రలేమి రాత్రులను గడిపింది.. చివరికి డాక్టర్ కావాలనే లక్ష్యంతో తొలి ప్రయత్నంగా నీట్ పరీక్షకు హాజరై దంత వైద్య కళాశాలలో సీటు సాధించింది. రేయింబవళ్లు కష్టపడి చదువుతూ... మళ్లీ నీట్ పరీక్షకు హాజరైంది. ఈ మేరకు 507 మార్కులు పొంది మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. కష్టానికి ఫలితం దక్కినట్లుగా అందరూ సంతోషపడ్డప్పటికీ చదువు కోసం వెళదామంటే ఆర్థిక సమస్యలు గుదిబండల మారాయి. పుస్తకాలు, దుస్తులు, ఫీజులకు డబ్బులు లేక ఎప్పటిలాగే తాత-నానమ్మలతో కలిసి కూలి పనులకు వెళుతోంది. ప్రతి ఏటా రూ.ఒక లక్ష 50వేలు ఉంటేనే ఆమె చదువుకోగలుగుతుంది. వీటి కోసం దాతలను ఆమె అభ్యర్థిస్తోంది. తన లక్ష్యానికి ఆర్థిక సహాయాలు అందించండి అంటూ వేడుకుంటుంది. గౌతమి ఈ విషయాన్ని కేపీఎస్జి సోషల్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా వాట్సాప్ గ్రూప్ ద్వారా పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్ వాట్సాప్ లో వారం రోజుల నుండి మెసేజ్ చేస్తు దాతల సహాయం కోరుతున్న సమయంలో చిన్నారులు భూక్యా రక్షిత(11),భూక్యా యశ్వంత్ నాయక్ లు ఏమైంది డాడి ఆ అక్కకి అని అడుగగా అక్క డాక్టర్ చదుకోవ దానికి డబ్బులు లేవు అక్కని చదివించడానికి ఆర్థిక సహాయం కావాలి అని చెప్పగా వెంటనే పెద్ద మనసుతో స్పందించి, వారి కిడ్నీ బ్యాంక్ లో దాచుకున్న డబ్బులను చదువులమ్మ తల్లికి 2500ఆర్థికసాయం అందించడం జరిగింది. కేపీఎస్జి సోషల్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా వాట్సాప్ గ్రూప్ వారికి చిన్నారులు రక్షిత, యశ్వంత్ నాయక్ లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి- సత్యవతి రాథోడ్

హైదరాబాద్, నవంబర్ 16:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిపాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన అని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మండిపడ్డారు. లగచర్ల బాధితులతో కలిసి బీఆర్ఎస్ నేతలు కలిసి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను శనివారం కలిశారు. కమిషన్ చైర్మన్‌కు పిటిషన్‌ను సమర్పించారు. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని కోరిన నేతలు కోరారు. అనంతరం సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. కలెక్టర్, అధికారులపై దాడి చేశారని అమాయకులైన రైతులపై అక్రమ కేసులు పెట్టారని, దాడి చేశారని మండిపడ్డారు. రేవంత్ నియోజకవర్గంలో ఫార్మా కంపెనీ కోసం గిరిజనుల భూమి మాత్రమే ఉందా.. అంటూ ప్రశ్నించారు.

రేవంత్ రెడ్డి అధికారం , దూరంకారం గిరిజనులపై చూపిస్తున్నాడని మండిపడ్డారు. భూమిపుత్రుల భూములను గుంజుకొనే ప్రయత్నం మానుకోవాలని హితవు పలికారు. వారి కడుపుకాలి తిరగపడితే వారిపై హత్యాయత్నం కేసులు పెట్టారని మండిపడ్డారు. ఫార్మా సిటీ ప్రయత్నాన్ని విరమించుకొని.. గిరిజనులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులపై జరిగిన దాడిని వ్యతిరేకిస్తున్నామని.. కానీ, ఒక కలెక్టర్ అక్కడికి వెళ్తే ఒక్క పోలీస్ అధికారి లేకపోవడంపై అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఇంటలిజెన్స్ ఏమైంది.. అంటూ నిలదీశారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా కక్ష రాజకీయాలు మానుకొని పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు.

దాడులు చేసిన పోలీసులపై కేసులు పెట్టాలి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

లగచర్లలో దాడి జరిగింది అధికారులపై కాదని.. గిరిజన ప్రజల మీద అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. గిరిజన మహిళలపై దాడులు చేసిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టాలని కమిషన్‌ను కోరారు. గిరిజన ప్రజలకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ న్యాయం చేస్తుందని నమ్ముతున్నామన్నారు. గిరిజన ప్రజల పై లైంగిక దాడులు చేశారని మహిళలు చెపుతున్నారని.. ఈ అంశంపై సమగ్ర దర్యాప్తు జరిపించి న్యాయం చేయాలని కోరారు.

అనంతరం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ.. ఫార్మా కంపెనీకి కమిషన్ వ్యతిరేకం కాదన్నారు. భూములు కోల్పోతున్న గ్రామస్తులు తమను కలిశారని.. భూములు కోల్పోతున్న ప్రజలకు న్యాయం చేయాలన్నారు. స్వేచ్ఛగా జీవించే హక్కు అంబేద్కర్ కల్పించారని.. లగచర్ల గ్రామంలో కమిషన్ త్వరలో పర్యటిస్తుందని.. కమిషన్ ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉంటుందని.. అన్యాయం జరిగితే కమిషన్ అసలు ఊరుకోదన్నారు. అధికారులపై జరిగిన దాడులు కమిషన్ ఖండిస్తుందన్నారు. కమిషన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కోవలక్ష్మి, అనిల్ జాదవ్, నాయకులు, జాన్సన్ నాయక్, రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

టీజీపీఎస్సీ చైర్మన్‌గా బీసీలకు అవకాశం కల్పించాలి

-బీసీ సం క్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

హైదరాబ్నాద్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్); తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీ జీపీఎస్సీ) చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ సం క్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు చైర్మన్ పదవి కాలం డిసెంబర్ 3వ తేదీతో పూర్తవుతుందని ఈసారి బీసీలకు టీజీపీ ఎస్సీ చైర్మన్ గా అవకాశం కల్పించాలని కోరుతూ ముఖ్య మంత్రి రేవంత్రెడ్డికి లేఖ రాసారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. మంత్రుల నుంచి కార్పొరేషన్ల చైర్మన్ల వరకు కేవలం ఒకే ఒక సామాజికవర్గానికి చెందిన వారికి అవకాశాలు దక్కుతున్నాయని ఆయన పేర్కొన్నా రు. బీసీలను గుర్తించి బీసీల అభివృద్ధికి బాటలు వేయాలనికోరారు. అందుకు జనగణన చక్కని ఆయుదమన్నారు. జనగణన సర్వే కు ప్రతి ఒక్కరు సహకరించాలని గుజ్జ సత్యం విజ్ఞప్తి చేసారు.

మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లో ఆరోపణలు.. బీజేపీ, కాంగ్రెస్‌లకు నోటీసులు జారీ చేసిన ఎన్నికల కమిషన్

న్యూఢిల్లీ, నవంబర్ 16 మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం కొనసాగుతున్నది. రెండు రాష్ట్రాల్లో నూ రాజకీయ పార్టీలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. అదే సమయంలో ఆయా పార్టీల నేతల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది. ఈ క్రమంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చేసిన అభ్యంతరకర ప్రకటనలపై ఎన్నికల సంఘానికి పరస్పరం ఫిర్యాదు చేసుకున్నాయి. రెండు పార్టీల జాతీయ అధ్యక్షులకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసి సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. కాంగ్రెస్ చేసిన ఫిర్యాదుపై సమాధానం ఇవ్వాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ఈసీ లేఖ రాసింది.

బీజేపీ చేసిన ఫిర్యాదుపై స్పందించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందన కోరింది. ఈ నెల 18 మధ్యాహ్నం ఒంటిగంట వరకు సమాధానం ఇవ్వాలని సూచించింది. గత లోక్‌సభ ఎన్నికల సందర్భంగా జారీ చేసిన సూచనలు పాటించాలని రెండు పార్టీలకు సూచించింది. ఇందులో స్టార్ క్యాంపెయినర్స్, నేతలపై నియంత్రణ ఉండాలని చెప్పింది. ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా విభజన అంశంపై చేసిన వ్యాఖ్యలపై ఈ నెల 14న కాంగ్రెస్ ఈసీకి ఫిర్యాదు చేసింది. మహారాష్ట్ర, జార్ఖండ్‌లో ప్రధాని మోదీ, అమిత్ షా ఎన్నికల ప్రచారంపై నిషేధం విధించాలని.. ఈ అంశంపై సమగ్ర విచారణ జరపాలని ప్రతిపక్ష పార్టీ డిమాండ్ చేసింది. ఎన్నికల ప్రచారంలో విద్వేషపూరిత ప్రసంగాలు చేసిన బీజేపీ నేతలందరిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ కోరింది.

8న మహారాష్ట్రలోని నాసిక్, ధులేలలో జరిగిన ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్, మిత్రపక్షాలపై చేసిన వ్యాఖ్యలను అసంబద్ధ ఆరోపణలు చేశారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. మాజీ ప్రధానులు నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలపై ఆరోపణలు చేశారన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై బీజేపీ నవంబర్ 11న ఫిర్యాదు చేసింది. రెండురాష్ట్రాల్లో బీజేపీని ఇరుకున పెట్టేందుకు ప్రయత్నించారని ఆరోపించింది. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుందని అబద్ధాలు అబద్ధాలు చెప్పారని.. రాహుల్‌కి అది అలవాటేనన్నారు. హెచ్చరించినా.. నోటీసులు ఇచ్చినా ఆయన తన వ్యాఖ్యలు మానుకోవడం లేదని కమిషన్ దృష్టికి తీసుకెళ్లింది. బీఎన్ఎస్ సెక్షన్ 353 కింద రాహుల్ గాంధీపై ఎఫ్ ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశామని మేఘవాల్

మణిపూర్‌లో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి

న్యూఢిల్లీ, నవంబర్ 16మణిపూర్‌లో గత కొన్ని రోజులుగా శాంతిభద్రతలు పెళుసుగా ఉన్నాయి. సంఘర్షణలో ఉన్న రెండు వర్గాలకు చెందిన సాయుధ దుర్మార్గులు దురదృష్టవశాత్తూ ప్రాణనష్టం మరియు పబ్లిక్ ఆర్డర్‌కు అంతరాయం కలిగించే హింసకు పాల్పడ్డారు. శాంతిభద్ర దతలను పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్ని భద్రతా బలగాలను ఆదేశిం చారు. హింసాత్మకమైన మరియు విఘాతం కలిగించే కార్యకలాపాలకు ఎవరైనా ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. సమర్థవం తమైన దర్యాప్తు కోసం ముఖ్యమైన కేసులను ఔఎంకి అప్పగించారు.శాంతి భద్రతలను కాపాడాలని, పుకార్లను నమ్మవద్దని, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు భద్రతా దళాలకు సహకరించాలని ప్రజలను అభ్యర్థించారు.

నవజాత శిశువులు మరణించిన ఆసుపత్రి వద్ద.. డిప్యూటీ సీఎంకు వీఐపీ స్వాగతం

లక్నో, నవంబర్ 16 ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదంలో పది మంది నవజాత శిశువులు మరణించారు. అయితే హాస్పిటల్ సందర్శన కోసం వచ్చిన డిప్యూటీ సీఎంకు అధికారులు వీఐపీ స్వాగతం పలికారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తాయి. ఉత్తరప్రదేశ్ ఝాన్సీలోని మహారాణి లక్ష్మీ బాయి మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. దీంతో నవజాత శిశు ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ)లో చికిత్స పొందుతున్న 54 మంది శిశువుల్లో పది మంది మరణించారు.

కాగా, ఈ సంఘటన నేపథ్యంలో ఆ శిశువుల కుటుంబాల్లో విషాదం నెలకొన్నది. అయితే ఆ ఆసుపత్రిని సందర్శించిన డిప్యూటీ సీఎం బ్రజేష్ పాఠక్‌కు అధికారులు వీఐపీ స్వాగతం పలికారు. హాస్పిటల్ ప్రాంగణంలోని రోడ్డు అంచుల్లో ముగ్గు చల్లారు. దీంతో యూపీలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. ఈ వీమరోవైపు ఆరోగ్యశాఖ బాధ్యతలు నిర్వహించే డిప్యూటీ సీఎం బ్రజేష్ పాఠక్ ఈ విమర్శలపై స్పందించారు. దీని పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వీఐపీ స్వాగతాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రి రోడ్డు వ

యాంటీమైక్రోబయాల్స్, డయాగ్నస్టిక్స్ మరియు వ్యాక్సిన్‌ల యాక్సెస్ మరియు స్థోమత కోసం అడ్డంకులను పరిష్కరించడం యొక్క భారతదేశం ప్రాముఖ్యత

న్యూఢిల్లీ, నవంబర్ 16కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీమతి. సౌదీ అరేబియా రాజ్యం జెద్దాలో ఈరోజు జరిగిన యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ పై 4వ మినిస్టీరియల్ హై-లెవల్ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో అనుప్రియా సింగ్ పటేల్ ప్రసంగించారు. కాన్ఫరెన్స్ యొక్క థీమ్ 'ప్రకటన నుండి అమలు వరకు - ఓఓఖీ నియంత్రణ కోసం బహుళ రంగ భాగస్వామ్యాల ద్వారా చర్యలను వేగవంతం చేయడం'.

ఈ సందర్భంగా శ్రీమతి మాట్లాడుతూ. పటేల్ మాట్లాడుతూ, "యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ అనేది ప్రపంచ ఆరోగ్యానికి ముప్పుగా పరిణమిస్తుంది, ఇది మానవులు, జంతువులు మరియు మొక్కల ఆరోగ్యం, అలాగే పర్యావరణ మరియు ఇతర సంబంధిత రంగాలలో సహకారాన్ని పెంపొందించే 'వన్ హెల్త్' విధానం ద్వారా తక్షణ చర్య అవసరం."

యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ పై డిక్లరేషన్‌లో చేసిన కట్టుబాట్లను అమలు చేయడానికి ఆచరణాత్మక దశల సమితిని వివరిస్తూ, శ్రీమతి. పటేల్ నిఘాను బలోపేతం చేయడం, సహకారాన్ని పెంపొందించడం మరియు యాంటీమైక్రోబయల్ యాక్సెస్‌కు క్లిష్టమైన అడ్డంకులను పరిష్కరించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఆమె మాట్లాడుతూ, "భారతదేశం స్థానిక మరియు జాతీయ స్థాయిలో సాక్ష్యం-ఆధారిత యాంటీమైక్రోబయాల్ వినియోగానికి మార్గనిర్దేశం చేయడానికి డేటా వినియోగాన్ని ఎనేబుల్ చేస్తూ, రంగాలలో AMR గుర్తింపు మరియు నిఘా సామర్థ్యాలను మెరుగుపరచడం లక్ష్యంగా సమగ్ర విధానాన్ని ప్రతిపాదిస్తోంది. ఇది రంగాల వారీగా సమీకృత మరియు ఇంటర్‌ఆపరబుల్ సర్వైలెన్స్ సిస్టమ్‌ల సృష్టికి పునాది వేస్తుంది.

AMRకి వ్యతిరేకంగా పోరాటంలో పాలనను మెరుగుపరచడానికి స్థిరమైన ఫైనాన్సింగ్ మరియు పరిశోధన పెట్టుబడులకు ప్రాధాన్యత ఇవ్వడం, అలాగే సమర్థవంతమైన పాలన కోసం స్పష్టమైన జవాబుదారీ ఫ్రేమ్‌వర్క్‌లను ఏర్పాటు చేయడం భారతదేశ ప్రతిపాదనలలో ఉన్నాయి. ఓఓఖీ బహుళ-భాగస్వామ్య ట్రస్ట్ ఫండ్ ఏర్పాటుకు మరియు 2025లో క్వాడ్రిపార్టైట్ సంస్థలచే ఓఓఖీకి వ్యతిరేకంగా చర్య కోసం సాక్ష్యాధారాలపై స్వతంత్ర ప్యానెల్ ఏర్పాటుకు కూడా భారతదేశం మద్దతు ఇస్తుంది.

శ్రీమతి ముఖ్యంగా క్వాడ్రిపార్టైట్ జాయింట్ సెక్రటేరియట్ ద్వారా సెక్టోరల్ మరియు మల్టీసెక్టోరల్ సహకారం మరియు సమన్వయాన్ని బలోపేతం చేయడంలో సభ్య దేశాలకు మద్దతు పెంచాలని పటేల్ పిలుపునిచ్చారు. "అభివృద్ధి చెందుతున్న దేశాలలో, ముఖ్యంగా తక్కువ మరియు మధ్య-ఆదాయ దేశాలలో యాంటీమైక్రోబయాల్స్, డయాగ్నస్టిక్స్ మరియు వ్యాక్సిన్‌ల యాక్సెస్ మరియు స్థోమత కోసం అడ్డంకులను పరిష్కరించడం యొక్క ప్రాముఖ్యతను భారతదేశం నొక్కి చెబుతుంది. ప్రతిపాదిత ఒక ముఖ్య పరిష్కారం స్థానిక లేదా ప్రాంతీయ తయారీ కేంద్రాల ఏర్పాటు మరియు సమానమైన ప్రాప్యతను నిర్ధారించడానికి నియంత్రణ యంత్రాంగాలను బలోపేతం చేయడం" అని ఆమె చెప్పారు.

శ్రీమతి AMR-సంబంధిత మరణాల బేస్‌లైన్ రేట్లను లెక్కించేందుకు స్టాటిస్టికల్ మోడలింగ్‌లో సామర్థ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని పటేల్ హైలైట్ చేశారు, UNGA పొలిటికల్ డిక్లరేషన్‌లో కట్టుబడి ఉన్నట్లుగా AMR -సంబంధిత మరణాలను 10% తగ్గించాలనే ప్రపంచ లక్ష్యం దిశగా సభ్యదేశాలు పురోగతిని ట్రాక్ చేయడంలో సహాయపడతాయి.

AMRకు దోహదపడే అంశాలు దేశాలు మరియు ప్రాంతాలలో మారుతూ ఉంటాయని, అందువల్ల, నవాలును సమర్థవంతంగా పరిష్కరించడానికి చర్యలు తప్పనిసరిగా స్థానిక సందర్భానికి అనుగుణంగా ఉండాలని ఆమె నొక్కిచెప్పారు. "ఏఎమ్ఆర్‌ను ఎదుర్కోవడంలో ప్రపంచ ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి భారతదేశం కట్టుబడి ఉంది, అదే సమయంలో పరిష్కారాలు సందర్భోచితంగా మరియు స్థిరంగా ఉన్నాయని నిర్ధారిస్తుంది" అని ఆమె పేర్కొంది.

AMRపై 4వ అత్యున్నత స్థాయి మంత్రివర్గ సమావేశంలో జారీ చేసిన 'జెద్దా కమిట్‌మెంట్స్', ఓఓఖీపై జఔఉం ఊఒఓ నుండి రాజకీయ ప్రకటనను ఆచరణాత్మక కట్టుబాట్లుగా అనువదించాలని నిర్ణయించింది, ఇది బహుళస్థాయి ఓఓఖీకి సంబంధించి జాతీయ ఓఓఖీ బహుళ-విభాగ సమన్వయ సంస్థలను రూపొందించడానికి కట్టుబడి ఉంటుంది. - ఆరోగ్య సవాళ్లు. జాతీయ కార్యాచరణ ప్రణాళికల నిధులు మరియు పర్యవేక్షణను పూర్తిగా అమలు చేయడానికి మరియు నిర్ధారించడానికి జాతీయ ఓఓఖీ కమిటీల రూపంలో సమన్వయ సంస్థలు, అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలు, ఏజెన్సీలు, తగిన శాసన సభలు, ప్రైవేట్ రంగం మరియు పౌర సమాజం యొక్క ప్రతినిధులను కలిగి ఉంటాయి. , మరియు కచ్చితమైన డేటాను సేకరించడానికి, దేశాలలో అల్ పురోగతులను ఉపయోగించుకోవడం ద్వారా, వర్తించే విధంగా, మరియు ప్రపంచ నిఘాలో క్రమం తప్పకుండా నివేదించండి. ఓఓఖీ మల్టీసెక్టోరల్ కోఆర్డినేటింగ్ బాడీలు సభ్య దేశాలలో సమర్థవంతమైన క్రాస్-డిపార్ట్‌మెంటల్ మరియు సెక్టోరియల్ పాలసీ ఫార్ములేషన్‌లలోకి సాక్ష్యాలను అనువదించడానికి సహాయపడతాయి.

తెరుచుకున్న అయ్యప్ప స్వామి ఆలయం

-'శరణం అయ్యప్ప' అంటూ హోరెత్తిపోయిన శబరిమల
-భారీ సంఖ్యలో భక్తులు.. దర్శన సమయాన్ని రోజుకు 18 గంటలకు పెంపు

పాతానమిట్టె నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: శబరిమల అయ్యప్పకు చెందిన మండల పూజా సీజన్ ప్రారంభమైంది. ఇవాళ అయ్యప్ప ఆలయాన్ని తెరిచారు. వేల సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు. శనివారం తెల్లవారుజామున ప్రధాన పూజారి అరుణ్ కుమార్ నంబూద్రి ఆలయ ద్వారాలను తెరిచారు. తలుపులు తీయగానే.. 'శరణం అయ్యప్ప' అంటూ శబరిమల హోరెత్తిపోయింది. శుక్రవారం నుంచే సన్నిధానంకు భక్తుల రాక మొదలైంది. వర్చువల్ క్యూ విధానం ద్వారా శనివారం 70 వేల మంది భక్తులు బుకింగ్ చేసుకున్నారు. స్పాట్ బుకింగ్‌ల ద్వారా మరో 10 వేల మంది బుక్ చేసుకునే అవకాశం ఉన్నది.ప్రతి రోజు నెయ్యి అభిషేకం తెల్లవారుజామున 3.30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. ఉదయం 7.30 నిమిషాలకు ఉషా పూజ ఉంటుంది. మధ్యాహ్నం 12.30 నిమిషాలకు ఉచ్ప పూజ నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 నిమిషాలకు దీపారాధన ఉంటుంది. రాత్రి 9.30 నిమిషాలకు అతజాపూజ నిర్వహిస్తారు. భారీ సంఖ్యలో భక్తులు వస్తున్న నేపథ్యంలో దర్శన సమయాన్ని రోజుకు 18 గంటలకు పెంచారు.

ఈనెల 28 నుంచి పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు

తిరుపతి, నవంబర్ 16: తిరుచానూరు పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు ఈనెల 28 నుంచి డిసెంబర్ 6 వరకు నిర్వహించనున్నామని టీటీడీ అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా టీటీడీ ధర్మకర్తల మండలి చైర్మన్ బీఆర్ నాయుడుకు ఈవో శ్యామల రావు ఆహ్వానపత్రికను అందజేశారు.

పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చైర్మన్‌కు వివరించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవో వి.వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణం

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. నిన్న స్వామివారిని 61,613 మంది భక్తులు దర్శించుకోగా 20,291 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.12 కోట్లు ఆదాయం వచ్చిందని వివరించారు.

మణికొండలోని అపార్టుమెంటులో భారీ అగ్నిప్రమాదం..

హైదరాబాద్, నవంబర్ 16: హైదరాబాద్ మణికొండలోని పుప్పాలగూడలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. గోల్డెన్ ఒరియల్ అపార్టుమెంటులో ఉన్న ఓ ఫ్లాట్‌లో షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గ్యాస్ సిలిండర్ పేలడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. మంటలు భారీగా ఎగసిపడటంతో భయాందోళనలకు గురైన ఫ్లాట్‌లో ఉంటున్న ఐదుగురు కుటుంబ సభ్యులతోపాటు అపార్టుమెంటు వాసులు బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మూడు ఫైర్‌ఇంజిన్లతో మంటలను అదుపుచేశారు.

అయితే అప్పటికే ఫ్లాట్ పూర్తిగా దగ్ధమైంది. డబ్బులు, బట్టలు, విలువైన సామాగ్రి కాలి బూడిదయ్యాయి. సుమారు రూ.50 లక్షల ఆస్తి నష్టం సంభించినట్లు బాధితులు వాపోయారు. కాగా, ఫైర్ ఇంజిన్ పోవడానికి దారి లేకపోవడంతో గంట పాటు అగ్నిమాపక సిబ్బంది శ్రమించాల్సి వచ్చింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

డీడీఎంఎస్ వొకేషనల్ కోర్స్ సెంటర్‌లో వివిధ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, నవంబర్ 16: దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్‌లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్ (నర్స్ కోర్స్), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవ తరగతి అని వివరించారు.

రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 30 చివరి తేదీ అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8309037134, 6305895867 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

అభివృద్ధికి చిరునామా మోదీ ..మరింత అభివృద్ధికి మోదీకే ఓటు - పవన్ కల్యాణ్

ముంబై, నవంబర్ 16 ఛత్రపతి శివాజీ మహరాజ్ నడిచిన నేలపై తాము ఎవరికీ భయపడేది లేదన్నారు జనసేన అధ్యక్షుడు, ఎపి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. . సనాతన ధర్మ పరిరక్షణే జనసేన లక్ష్యమని అన్నారు. సినిమాల్లో పోరాటాలు చేయడం, గొడవ పెట్టడం చాలా ఈజీ అని.. నిజ జీవితంలో ధర్మం కోసం కొట్లాడటం, నిలబడటం చాలా కష్టమని తెలిపారు.

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆయన మహాయుతి కూటమి గెలుపు కోసం దగ్లూర్ లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశంలో ప్రతి హిందువు గుండెలో రామనామం లేకుండా ఉండదని అన్నారు. హిందువులంతా ఏకమైతే దేశాన్ని విచ్ఛినం చేసేందుకు వచ్చే వాళ్లు ఎంత అంటూ హాట్ కామెంట్ చేశారు. ఛత్రపతి శివాజీ నడిచిన నేలలో ఎలాంటి దమ్మాలకు భయపడేది లేదని మజ్లిస్ పార్టీ నేతలకు పవన్ మాస్ వార్నింగ్ ఇచ్చారు.

బాబా సాహెబ్ అంబేద్కర్ కర్మ భూమిగా నిలచిన గొప్ప భూమిపై గౌరవం తెలపడానికి , . రాజ మాత జీజీయా భాయ్ నేర్పిన విలువలతో ఈ నేలకు మనస్ఫూర్తిగా నమస్కరించడానికి వచ్చానన్నారు. అంతకుముందు తాను మరాఠాలో మాట్లాడేందుకు ప్రయత్నిస్తాను. మాట్లాడేప్పుడు తప్పులు ఉంటే క్షమించండి అని అన్నారు.

బాలా సాహెబ్ ఠాక్రేను జీవించి ఉండగా కలిసే అవకాశం రాలేదని అంటూ . అన్యాయాలు, అక్రమాలు ఎదిరించడంలో ఆయన నాకు బలమైన స్ఫూర్తి అని అన్నారు పవన్. సనాతన ధర్మాన్ని ఏ మాత్రం భయపడకుండా పరిరక్షించడంలో ఆయన తనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. జనసేన ఏడు సిద్ధాంతాల్లో ఒకటైన ప్రాంతీయతను విస్మరించని జాతీయ వాదం అనే సిద్ధాంతానికి బాలాసాహెబ్ వాదమేనని అన్నారు ఏ విషయాన్ని అయినా ధైర్యంగా చెప్పడం.. నిర్మోహమాటంగా నిక్కచ్చిగా ఉండడం. అధికారంతో సంబంధం లేకుండా తమ సిద్ధాంతాలకు బలంగా కట్టుబడి ఉండడం ఠాక్రే గారి నుంచి నేర్చుకున్నానని అన్నారు పవన్.

గడచిన పదేళ్లుగా దేశంలో ఎన్డీఏ పాలనను గమనిస్తే ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్ అందరికీ కనపడుతున్నదని చెప్పారు. . దివ్య రామమందిరంతో అలంకరించిన ఆయోధ్య , ప్రపంచ పటంపై తిరంగా రెపరెపలాడుతూ కనబడుతోందని జనసేనాని చెప్పారు. ఎన్డీఏ పాలనలో దేశ నలుమూలలను కలిపే రహదారులు , పల్లెపల్లెకు విస్తరించిన రోడ్లు కనబడున్నాయన్నారు.

గడచిన పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం 25 కోట్ల మంది భారతీయులను పేదరికం నుంచి విముక్తి చేసిందన్నారు. 4 కోట్ల రైతులకు పంట బీమా అందించిందని, పీఎం కిసాన్ ద్వారా 12 కోట్ల మందికి లబ్ధి చేకూరిందని, ముద్ర యోజన ద్వారా 30 కోట్ల మంది ఆడబిడ్డలకు చేయూత ఇచ్చిందన్నారు. అభివృద్ధికి చిరునామాగా ఉన్న మోదీ నాయకత్వంలోని కూటమికే ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు పవన్.

బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

-టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అందుకే ఆపార్టీ నేతలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధి, తాము ఏడాదిలో చేసిన అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధమని నవాల్ విసిరారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ నిద్ర ప్రజల అటెన్షన్ డైవర్ట్ చేయడానికేనని విమర్శించారు. బీజేపీ నేతల మూసీ నిద్ర వల్ల ఒరిగేది ఏమీ ఉండదని అన్నారు. మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై విజయోత్సవాలు జరుపుతున్నామని చెప్పారు. మహిళలకు, అన్నివర్గాల ప్రజలకు ఏం చేశావో వరంగల్ విజయోత్సవ సభలో వెల్లడిస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

తండ్రిని అడ్డుపెట్టుకుని కేటీఆర్ అరాచకం చేశారు

-తెలంగాణ రాకముందు మీ ఆస్తులు ఎన్ని?
- రాబందుల రాజ్యం కేసీఆర్ కుటుంబానిదే
-కేటీఆర్‌పై ఎమ్మెల్యే మందుల సామెలు ఫైర్

హైదరాబాద్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: మాజీ మంత్రి కేటీఆర్‌పై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెలు తీవ్ర విమర్శలు గుప్పించారు. లగచర్లపై బీఆర్ఎస్ చేసిన దుర్మార్గపు చర్యలు బయటపడ్డాయని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేటీఆర్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. కేటీఆర్ తండ్రి చాటు పిలగాడని విమర్శించారు. శనివారం సీఎల్పీ మీడియా కొంటర్‌లో మందుల సామెలు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని కేటీఆర్ అరాచకం చేశారని ఆరోపించారు. తెలంగాణ రాకముందు మీ ఆస్తులు ఎన్ని అని ప్రశ్నించారు. రాబందుల రాజ్యం కేసీఆర్ కుటుంబానిదేనని విమర్శలు చేశారు. కేసీఆర్ కుటుంబంలో ఉన్న ఆరుగురు రాబందులేనని ఆక్షేపించారు. కలెక్టర్లను మాజీ సీఎం కేసీఆర్ బానిసలుగా చేశారని ధ్వజమెత్తారు. ఐఏఎస్‌లతో కాళ్లు మొక్కించుకోవడం, దాడి చేయడం బీఆర్ఎస్ నాయకుల పని అని మందుల సామెలు ఆరోపించారు."కాళ్లు మొక్కిన వారిని కేసీఆర్ ఎమ్మెల్సీలను చేశారు. నీ జేజమ్మ వచ్చినా మమ్మల్ని ఏం చేయలేరు. ప్రభుత్వానికి కొండంత ప్రజాబలం ఉంది. మమ్మల్ని గోరంత కూడా ఏం చేయలేరు. రేవంత్ ఎక్కడ దాచుకున్నాడో చెప్పండి. తెలంగాణ పేరు మీద బీఆర్ఎస్ నాయకులు లీడర్లు అయ్యారు. రేవంత్ రెడ్డిని ఎవరు దించుతారో రండి. హరీష్‌రావు మేడిగడ్డ దగ్గర చాప వేసుకొని పడుకున్నాడు. బీఆర్ఎస్ తెర చినిగిపోయింది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మూసీ దగ్గర పడుకుంటే మంచిది. బీజేపీ నాయకులు మూసీ దగ్గర పడుకుంటా అంటే మేమేమైనా వద్దని అన్నామా.. అడ్డుకుంటున్నామా అని ప్రశ్నించారు. బీజేపీ నాయకులు మనిషికో గ్లాస్ తీసుకెళ్లి మూసీ నీళ్లను తాగాలి" అని మందుల సామెలు ఎద్దేవా చేశారు.

తెలంగాణలో రానున్నది బీసీల రాజ్యమే

-రాజ్యాధికారం కోసం పోరాడకపోవడం వల్లనే బీసీలకు రాజకీయాల్లో ఈ వివక్ష..
-బీసీలంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి..
-రాజ్యాధికారమే జెండా ,ఎజెండాగా ముందుకు సాగాలి..
-బీసీలు పోరాడితే అగ్రవర్ణాలు అనివార్యంగా ఖుర్చీలు ఖాళీ చేయడం ఖాయం..
-రాజ్యాధికార సాధనకై బీసీ గోర్ఖాలను తయారుచేస్తున్నాం
-బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్.

నిజామాబాద్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్)శ్రీ;రాజ్యాధికారమే జెండా, ఎజెండా గా బీసీలందరూ ఐక్యమత్యంగా ముందుకు సాగాలని దాసు సురేశ్ పిలుపునిచ్చారు. బీసీల ఐక్యమత్యంతో తెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీసీల రాజ్యమేనని ఆయన వెల్లడించారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నాగయ్య నేతృత్వంలో శనివారం బీసీల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీసీరాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ హాజరయ్యారు.బీసీలు రాజ్యాధికారం కోసం దృఢంగా పోరాడితే అగ్రవర్ణాలు అనివార్యంగా అధికార కుర్చీలు ఖాళీ చేయడం ఖాయమన్నారు. రాజ్యాధికార సాధనకై బీసీ గోర్ఖాలను తయారు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రస్తుత రాజకీయ పార్టీలది అవకాశవాద రాజకీయమేనని ఆయన దుయ్యబట్టారు.జాతీయ పార్టీలు ఓబీసీలను అమాయకులను చేసి మోసపూరిత విధానాలను అనుసరిస్తున్నాయని ఆరోపించారు.సమాన వాటా కోసం.. హక్కుల కోసం.పార్టీ టిక్కెట్ల కోసం..సంక్షేమ పథకాల కోసం..ఏ పార్టీ కోసం ఎదురుచూసేది లేదన్నారు.. చేయిచాచి అడిగేది లేదు..ఇక బరిగీసి కొట్టాడుడే బీసీల ముందున్న ఏకైక మార్గమని ఆయన అన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు హైమావతి, రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్, నిజామాబాద్ ఉపాధ్యక్షులు అల్లుళ్ల నారాయణ, హనుమకొండ జిల్లా గౌరవ అధ్యక్షులు జూలూరి రమేష్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారి పద్మావతి, బీసీ లెక్చరర్స్ జెఏసీ స్టేట్ కన్వీనర్ కాముని సుదర్శన్, కరీంనగర్ బాద్యులు కుమార్ గౌడ్ ,నిజామాబాద్ ఉపాధ్యక్షులు కరాటే రమేష్, నలహాదారులు నామాల శంకర్, ఉస్కెల గంగారాం, కామారెడ్డి ఇన్చార్జి సూర్య మల్లేష్, సహాయక ఇన్చార్జి చింతల శంకర్,, సోషల్ మీడియా ఇన్చార్జి రాజేందర్, కరీంనగర్ మహిళా విభాగం ఇంచార్జ్ సామనపల్లి లక్ష్మి , స్వరూప గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాంబార్లో పడి బాలుడి మృతి

అమరావతి, నవంబర్ 16: సెల్ఫోన్తో ఆడుకుంటూ.. ప్రమాదవశాత్తు సాంబార్ గిన్నెలో పడి బాలుడు మృతి చెందిన సంఘటన కర్నూలు జిల్లా గోనెగండ్ల మండల పరిధిలో చోటుచేస్తుంది.

వివరాల్లోకి వెళితే ఇలా ఉన్నాయి. గోనెగండ్ల లో శుక్రవారం ఓ ఇంట్లో శుభకార్యం జరిగింది. ఈ శుభకార్యానికి గద్వాల జిల్లా, వడ్డేపల్లి మండలం పైపాడుకు చెందిన వీరేశ్ తన కుటుంబంతో కలిసి వెళ్లాడు. కాగావీరేశ్ కుమారుడు జగదీశ్ (6) సెల్ ఫోన్ తో ఆడుకుంటూ అక్కడే ఉన్న సాంబార్ గిన్నెపై కూర్చున్నాడు.

అయితే ప్రమాదవశాత్తు సాంబార్ గిన్నె మూత జారిపోవడంతో అందులో పడిపోయాడు. బాలుడి కేకలు విన్న తల్లిదండ్రులు వెంటనే అతన్ని స్థానిక ఆసుపత్రికి తరలించారు.

అక్కడి వైద్యుల సూచనతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. పొరుగున ఉన్న తెలంగాణ నుంచి కర్నూలు జిల్లాకి వలస వచ్చి శుభకార్యముకు వెళ్లి.. కొడుకును పోగొట్టుకోవడంతో బాలుని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు.

రాజన్న ఆలయ బోర్డ్ ఏర్పాటుకు మార్గాలను అన్వేషిస్తాం

-మంత్రి పొన్నం ప్రభాకర్

-కార్తీకమాసం సందర్భంగా రాజన్నకు ప్రత్యేక పూజలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ రాజరాజేశ్వర స్వామిని శనివారం రాష్ట్ర బిసి సంక్షేమ రవాణా శాఖ

మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి పొన్నం దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పొన్నం ప్రభాకర్ కార్తీక మాసం సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 20న రాజన్న దర్శనం కోసం వేములవాడ వస్తున్నారని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులు, టెక్స్ టైల్స్ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో ధనిక రాష్ట్రముగ ఉండే మేము అధికారంలోకి వచ్చే నాటికి అప్పుల్లో ఉందన్నారు. లక్ష రుణమాఫీ కి ఆరు కిస్తీల్లో గత ప్రభుత్వం చేసిందని, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన అనంతరం రూ. 2 లక్షలు రుణ మాఫీ చేసామని పేర్కొన్నారు.

రూ. 2 లక్షల కు పైగా ఉన్న వారికి మాఫీ చేస్తామనోజ్ ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు.

మిల్లర్లు రూ. 20 కోట్లు ధాన్యం డబ్బు కట్టకుండ ఉన్నారని, అలాంటి వారికి ధాన్యం ఇవ్వడం లేదన్నారు. అలాంటి వారికి కమర్షియల్ వ్యాపారానికి ఇబ్బందిమిల్లర్లు డబ్బులు కట్టాలని, రైతులకు ఇబ్బంది కలిగించోద్దన్నారు.

సన్న ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తున్నాము భవిష్యత్ లో రైతులు సన్న ధాన్యం సాగుంచేయాలని, మెస్ చార్జీలు కాస్మో టిక్ చార్జీలు పెంచామని, 19 వరంగల్ సభకు ముఖ్యమంత్రి, క్యాబినెట్ రాష్ట్ర నాయకులు వస్తున్నారన్నారు. మహబూబ్ నగర్ లో రైతు సదస్సుహైదారాబాద్ లో పెద్ద ఎత్తున సదస్సుగత ప్రభుత్వంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయం చెప్పడానికి లేదని, ప్రజలు నిరసన వ్యక్తం చేయడానికి లేదన్నారు.ప్రజా పాలనలో స్వేచ్ఛ ఉందని స్పష్టం చేశారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మంత్రిగా అర్హత లేదని, కలెక్టర్ పై దాడిచేస్తే అరెస్టు చేయొద్దని, చట్టం తన పని తాను చేసుక పోతుందన్నారు.

వేములవాడ అథారిటీ ఉండగా బోర్డు వేయడానికి లేదని, బోర్డు ఏర్పాటుకు గల మార్గాలను పరిశీలిస్తామని తెలిపారు. ఆయన వెంట ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలి

-పభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-హెలిపాడ్, సభ ప్రాంగణం, పార్కింగ్ ఏర్పాట్ల పరిశీలన

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగాహెలిపాడ్, సభ

ప్రాంగణం,పార్కింగ్ ఏర్పాట్లను రాష్ట్ర దేవాదాయ శాఖ, జౌలి శాఖ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్, టూరిజం శాఖ ఎండి హనుమంతు, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ అఖిల్ మహాజన్ లు పరిశీలించారు.

అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూరాజన్న క్షేత్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తూన్నారని, సీఎంతో పాటు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితర మంత్రులు రానున్నట్లు తెలిపారు. నూలు డిపో ఏర్పాటు నేతన్నల చిరకాల కోరిక అని, సీఎం రాకతో నేతన్నల 30ఏండ్ల కల నెరవేరనుందన్నారు.

శృంగేరి పీఠం వారి ఆదేశాల మేరకు బ్రాహ్మణుత్సవములచే రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని, రాజన్న భక్తులకు సులువుగా శీఘ్రమైన దర్శనం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు.

ఆనాడు పిసిసి అధ్యక్షుడి హోదాలో వచ్చిన రేవంత్ రెడ్డి నేడు సీఎం హోదాలో ఆలయానికి వచ్చి రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని స్వామివారిని వేడుకుంటారని, గతంలో ఎన్నడూ లేని విధంగా ఇటీవల ప్రకటించిన బడ్జెట్లో రాజన్న ఆలయ అభివృద్ధికి రూ. 50కోట్లు కేటాయించడం జరిగిందన్నారు.సీఎం పర్యటనలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయం, యారన్ డిపోతో పాటు రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తారని తెలిపారు.సీఎం పర్యటనతో ఇప్పటికే ముగింపు దశకు చేరుకున్న ప్రాజెక్టు పనులతో పాటు శ్రీపాద ప్రాజెక్టు పనులకు అడుగులు పడనున్నాయని, సీఎం పర్యటనకు సంబంధించి సభ వేదిక, హెలిప్యాడ్ వంటి ఏర్పాట్లను పరిశీలించామన్నారు.

పర్యటనకు సంబంధించి అన్ని రకాల వకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సీఎం పర్యటనకు సంబంధించి మినిట్ టూ మినిట్ షెడ్యూల్ తయారవుతుందన్నారు. ఈనెల 20వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు రాజన్న ఆలయ గుడి చెరువు ప్రాంగణంలో సీఎం బహిరంగ సభ ఉంటుందని, రాజన్న సిరిసిల్ల జిల్లా అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కొనసాగనున్న సీఎం సభకు జిల్లావ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజల తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. వారి వెంట దేవాదాయ శాఖ స్థపతి వల్లి నాయగం, ఈవో వినోద్ రెడ్డి,ఇతర అధికారులు, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ నాయకులు కనికరపు రాకేష్, పుల్కుర రాజు, అక్రమ్ ఉన్నారు.

నగరంలో దారుణం.. నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం

హైదరాబాద్ నవంబర్ 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ప్రేమోన్మాదులు రెచ్చిపోతున్నారు. ప్రేమించకపోయినా, తాము చెప్పినట్లు వినకపోయినా మహిళలపై దాడులకు తెగబడుతున్నారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ప్రేయసిని విదేశాలకు పంపించాడనే కారణంగా ఆమె తండ్రిపై ప్రేమికుడు తుపాకీతో కాల్పులకు తెగబడ్డాడు. ఈ ఘటన మరవక ముందే నగరంలో మరో దారుణం వెలుగు చూసింది. తనను ప్రేమించకపోతే ఎయిడ్స్ ఇంజక్షన్ చేస్తానంటూ విద్యార్థినిపై బెదిరింపులకు దిగాడు ఓ దుర్మార్గుడు. ప్రతి రోజూ బెదిరిస్తూ యువతి నుంచి పలుమార్లు డబ్బులు వసూలు చేసి జల్సాలు చేశాడు. రోజూ ఆమె వెంట పడుతూ చదువుకోనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.నాగార్జున సాగర్‌కు చెందిన చెరుకుపల్లి విజయ్ కుమార్ అనే యువకుడు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినికి పరిచయం అయ్యాడు. మొదట స్నేహితుడిగా ఉంటానని చెప్పి తర్వాత ప్రేమ పేరుతో వేధించడం మొదలుపెట్టాడని యువతి ఆవేదన వ్యక్తం చేసింది. ఇద్దరూ సరదాగా కలిసి ఉన్న సమయంలో దిగిన ఫొటోలు, వీడియోలను అందరికీ చూపిస్తానంటూ బెదిరింపులకు దిగుతున్నాడని బోరున విలపించింది. ప్రేమ పేరుతో వెంట పడుతూ నవంబర్ 11న కాలేజీ నుంచి వస్తున్న సమయంలో బలంవతంగా నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడని తెలిపింది. అనంతరం తనపై అత్యాచారం చేశాడని విద్యార్థిని కన్నీటి పర్యంతం అయ్యింది. కొంతకాలంగా తన తల్లిదండ్రులకు సైతం ఫోన్లు చేస్తూ చంపేస్తానని బెదిస్తున్నాడని నర్సింగ్ విద్యార్థిని చెప్పింది. బంధువులకు సైతం కాల్స్ చేస్తూ తనను చంపేస్తానని వారినీ బెదిరిస్తున్నాడని ఆరోపించింది. ప్రతి రోజూ కాలేజీ నుంచి వస్తున్న సమయంలో వెంట పడుతూ కొడుతున్నాడని తెలిపింది. శుక్రవారం సాయంత్రం కూడా నేరుగా తన ఇంటి కొచ్చి మరీ తల్లిదండ్రులపై దాడి చేశాడని ఆవేదన వ్యక్తం చేసింది. విజయ్ కుమార్ నుంచి తనకు, కుటుంబానికి ప్రాణహాని ఉందంటూ హయత్ నగర్ పోలీసులను యువతి ఆశ్రయించింది. అతను మరికొంత మంది అమ్మాయిలను సైతం ఇలాగే బ్లాక్ మెయిల్ చేస్తున్నాడని విద్యార్థిని ఆరోపించింది. ఇదే విషయమై నాగార్జునసాగర్‌లో గతంలో ఫిర్యాదు చేయగా కేసు కూడా నమోదు అయ్యిందని బాధితురాలు వెల్లడించింది. యువతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన హయత్ నగర్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణకు పొన్నం అశోక్ గౌడ్ శుభాకాంక్షలు

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన నాగుల సత్యనారాయణను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ శనివారం అయన ఛాంబర్ లో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ నాయీమా నాసారి, జిల్లా చైర్మన్ ఇరుకుల్ల అశ్విన్, వైస్ చైర్మన్ కొండాపురం వెంకట్ రెడ్డితో పాటు సీనియర్ న్యాయవాది ధర్మేందర్, కన్వీనర్స్ వివేక్, అనిల్జ్ జాయింట్ కన్వీనర్ రాగుల కర్ణాకర్, అన్సర్ అలీ, కడగండ్ల తిరుపతి, రాజురి రమేష్, జెట్టి శేఖర్, బొద్దుల రాజేష్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అనధికారంగా ఫెస్టిసైడ్ వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవు

-వేములవాడ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ

పట్టణ పరిధిలో అనధికారంగా ఫెస్టిసైడ్ వ్యాపారాలు నిర్వహిస్తే చర్యలు తప్పవని వేములవాడ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ హెచ్చరించారు.

పెస్టిసైడ్స్ దుకాణాల వ్యాపారులతో శనివారం వేములవాడ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వ్యాపారులు అనధికారికంగా ఎలాంటి లైసెన్స్ లు లేకుండా వ్యాపారాలు నిర్వహించరాదని సూచించారు. దుకాణాలలో నకిలీ విత్తనాలు, ఎరువులు, కాలం చెల్లిన హానికరమైన మందులు అమ్మవద్దని, ఎవరైనా నియమ నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ

రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను బీఆరెస్ ఇంచార్జి చెల్మెడ లక్ష్మీ నరసింహరావు పరామర్శించారు.

మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు బండ్ల కిషన్ తండ్రి బండ్ల గంగారాం ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను, అలాగే భీమారం మండల మన్నెగూడెం కొండ కిషన్ గౌడ్ మరణించగా వారి కుటుంబ సభ్యులను, భీమారం మండలం కమ్మరిపేట గ్రామానికి చెందిన కార్యకర్త వన్నెల దశగౌడ్ కుమారుడు సంజీవ్ గుండెపోటుతో ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, అదే గ్రామానికి చెందిన జవ్వాజి జలంధర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మండల అధ్యక్షుడు సత్తిరెడ్డీ, సీనియర్ నాయకులు సురేష్, అజిత్ రావు, ఆదిరెడ్డి, రవీందర్ రావు, శ్రావణ్, తదితరులు ఉన్నారు.

హైవేపై కలకలం.. సూట్‌కేస్‌లో మహిళ మృతదేహం

లక్నో, నవంబర్ 16 హైవేపై కలకలం చెలరేగింది. రోడ్డు పక్కన రెడ్ సూట్‌కేస్ కనిపించింది. తెరిచి చూసిన కొందరు అందులో మహిళ మృతదేహం ఉండటం చూసి షాక్ అయ్యారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం ఉదయం ఢిల్లీ-లక్నో హైవే పక్కన వదిలేసిన ఎర్రటి సూట్‌కేస్‌ను కొందరు గమనించారు. దానిని తెరిచి చూడగా అందులో కుక్కి ఉన్న మహిళ మృతదేహం కనిపించింది. దీంతో వారు షాక్ అయ్యారు.

కాగా, ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మహిళ మృతదేహాన్ని సూట్‌కేస్ నుంచి బయటకు తీసి పరిశీలించారు. ఆమె శరీరంపై గాయాలున్నట్లు తెలిపారు. మహిళ వయస్సు 25 నుంచి 30 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు చెప్పారు. ఆధారాల సేకరణ కోసం ఫోరెన్సిక్ బృందాన్ని రప్పించారు. మహిళ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాకిస్థాన్ నడ్డివిరిచిన యువపేసర్.. పొట్టి సిరీస్ పట్టేసిన ఆస్ట్రేలియా

న్యూఢిల్లీ, నవంబర్ 16 ఆస్ట్రేలియా గడ్డపై వన్డే సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించిన పాకిస్థాన్ కు టీ20ల్లో పరుసగా రెండో ఓటమి ఎదురైంది. సిడ్నీ మైదానంలో యువపేసర్ స్పెన్సర్ జాన్సన్(5/26) నిప్పులు చెరగడంతో ఆసీస్ 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. స్వల్ప ఛేదనలో జాన్సన్ పాక్ నడ్డివిరిచాడు. ఓవైపు అందరూ డగౌట్‌కు క్యూ కడుతున్నా ఉస్మాన్ ఖాన్(52) ఒక్కడే అర్ధ శతకంతో ఒంటరి పోరాటం చేశాడు. అతడిని కూడా పెవిలియన్ పంపిన జాన్సన్ ఆస్ట్రేలియా సిరీస్ విజయంలో ముఖ్య భూమిక పోషించాడు.

స్వదేశంలో వన్డే సిరీస్ కోల్పోయిన ఆస్ట్రేలియా టీ20 సిరీస్‌లో అదరగొడుతోంది. గబ్బా మైదానంలో గ్లెన్ మ్యాక్స్‌వెల్ మెరుపులతో జయకేతనం ఎగురువేసిన ఆసీస్ రెండో టీ20లోనూ అదే జోరు చూపింది. ప్రత్యర్థిపై 13 పరుగుల విజయంతో సిరీస్‌లో రెండడుగులు ముందుకేసింది. మొదట ఓపెనర్లు మాథ్యూ షార్ట్(32), జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్(20) లు పాక్ పేసర్లకు దడ పుట్టిస్తూ 3.4 ఓవర్లోనే 54 పరుగులు జోడించారు.

దంచికొడుతున్న ఈ జంటను విడదీసిన హ్యారిస్ రవుఫ్(4/22) పాక్‌కు బ్రేకిచ్చాడు. ఆ తర్వాత సుఫీయన్, అబ్బాస్ అఫ్రిదిలు కూడా చెలరేగగా ఆసీస్ కష్టాల్లో పడింది. గత మ్యాచ్ హీరో గ్లెన్ మ్యాక్స్‌వెల్(21) ధనాధన్ ఆడలేకపోయాడు. ఆఖర్లో అరోన్ హార్డీ(28), టిమ్ డేవిడ్(18)లు బ్యాట్ ఝుళిపించగా ఆసీస్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 147 పరుగులు చేసింది.

అనంతరం ఇన్నింగ్స్ ఆరంభించిన పాకిస్థాన్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. మాజీ సారథి బాబర్ ఆజాం(3)ను గ్జావియర్ బార్ట్‌లెట్ వెనక్కి పంపాడు. ఆ తర్వాత స్పెన్సర్ జాన్సన్(5/26) తన ప్రతాపం చూపిస్తూ టాపార్డర్ పని పట్టాడు. అయితే.. ఉస్మాన్ ఖాన్(52) హాఫ్ సెంచరీతో జట్టును గట్టెక్కించే ప్రయత్నం చేశాడు. కానీ, జాన్సన్‌కు తోడుగా ఆడం జంపా(2/19) విజృంభించగా మిగతావాళ్ల నుంచి అతడికి సహకారం అందలేదు. దాంతో, పాక్ విజయం వాకిట బొక్కబోర్లాపడింది. ఇరుజట్ల మధ్య నామమాత్రమైన మూడో టీ20 నవంబర్ 18న హోబర్ట్‌లో జరుగనుంది.

టీ20ల్లో టీమిండియా శకం.. రికార్డు సిరీస్ విజయాలే సాక్ష్యం..!

హైదరాబాద్, నవంబర్ 16:విధ్వంసక ఇన్నింగ్స్‌లకు పెట్టింది పేరైనా పొట్టి క్రికెట్‌లో భారత జట్టు శకం నడుస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఏమంట మొదలైందో అప్పటి నుంచి టీ20ల్లో టీమిండియా జోరు చూపిస్తోంది. అరంభ్ సీజన్(2007) పొట్టి వరల్డ్ కప్ చాంపియన్‌గా అవతరించిన భారత్.. తాజాగా వెస్టిండీస్ గడ్డపై రెండో టీ20 వరల్డ్ కప్‌ను సగర్వంగా ముద్దాడింది. అంతేనా.. తాజాగా దక్షిణాఫ్రికా గడ్డపై కుర్రాళ్ల సెంచరీల మోతతో మరో పొట్టి సిరీస్ కొల్లగొట్టింది. తద్వారా ఈ ఏడాది రికార్డు స్థాయిలో ఆరు టీ20 సిరీస్‌లను మెన్ ఇన్ బ్లూ సొంతం చేసుకుంది.

టీ20 ఫార్మాట్ అంటే చాలు రెచ్చిపోయే కుర్రాళ్లు భారత జట్టుకు కొండంత అండ అవుతున్నారు. సీనియర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, జడేజాలు వైదొలిగినా 'మేమున్నామంటూ' జూనియర్లు సూర్యకుమార్ యాదవ్, సంజా శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, రింకూ సింగ్‌లు పంజా విసిరుతున్నారు. వీళ్ల మెరుపు ఇన్నింగ్స్‌లతో ఈ ఏడాది టీమిండియా ఆరో టీ20 సిరీస్ కైవసం చేసుకుంది.

ఈ ఏడాది జనవరిలో అఫ్గనిస్థాన్‌ను 3-0తో వైట్ వాష్ చేసిన భారత్.. ఆపై జూన్‌లో జరిగిన టీ20 వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ ఆధ్వర్యంలోని టీమిండియా అజేయంగా 8 విజయాలతో విజేతగా నిలిచింది.

పొట్టి కప్ చాంపియన్లుగా జింబాబ్వే పర్యటనకు వెళ్లిన భారత జట్టు 4-1తో ఆతిథ్య జట్టును మట్టికరిపించి సిరీస్ వశం చేసుకుంది. అనంతరం గౌతం గంభీర్ హెడ్‌కోచ్‌గా శ్రీలంకకు వెళ్లిన సూర్యకుమార్ యాదవ్ బృందం అక్కడా అదరగొట్టింది. లంకకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా 3-0తో సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది.

ఇక స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగిన మూడు టీ20ల సిరీస్‌లో భారత కుర్రాళ్లు దంచేయగా 3-0తో సిరీస్ సొంతమైంది. ఇప్పుడు దక్షిణాఫ్రికా పర్యటనలో సంజూ శాంసన్, తిలక్ వర్మలు రెండేసి సెంచరీలతో విజృంభించగా టీమిండియా 3-1తో పొట్టి సిరీస్‌ను పట్టేసింది.

దాంతో, ఈ ఏడాది ఇప్పటివరకూ 26 టీ20లు ఆడిన భారత్ 24 విజయాలతో ఆధిపత్యాన్ని చెలాయించింది.

సేవల విస్తరణ దిశగా జొమాటో.. డిస్ట్రిక్ట్ అనే కొత్త యాప్ ప్రారంభం..!

న్యూఢిల్లీ, నవంబర్ 16ప్రముఖ ఫుడ్ డెలివరీ అగ్రిగేటర్ జొమాటో కొత్త సేవలు ప్రారంభించింది. ఇప్పటికే క్విక్ కామర్స్ రంగంలో దూసుకెళ్తున్న జొమాటో .. తన సేవల విస్తరణకు సిద్ధమైంది.

తాజాగా డిస్ట్రిక్ట్ అనే పేరుతో కొత్త యాప్ ప్రారంభించింది. దీంతో టికెట్ బుకింగ్, డైనింగ్ సహా పలు రకాల సేవలను యూజర్లకు అందుబాటులోకి వస్తాయి.

జొమాటో తచ్చిన తాజా డిస్ట్రిక్ట్ యాప్‌లో సినిమా టికెట్ల బుకింగ్, ఈవెంట్ల టికెట్ బుకింగ్ చేసుకోవచ్చు. స్పోర్ట్స్ టికెటింగ్, లైవ్ షోలు, షాపింగ్, డైనింగ్ సేవలు కూడా ఈ యాప్‌లో జత చేసింది. గత ఆగస్టులో ప్రముఖ ఫిన్ టెక్ సంస్థ పేటీఎం నుంచి రూ. 2,048 కోట్లకు టికెటింగ్ బిజినెస్‌ను కొనుగోలు చేసిన జొమాటో.. తాజాగా కొత్త సేవలకు తన వ్యాపార విస్తరణకు శ్రీకారం చుట్టింది.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.